Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

వాయిస్ టుడే దిన పత్రిక ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న పాఠకులకు, శ్రేయోభిలాషులకు, రిపోర్టర్స్ కు ఆఫీస్ సిబ్బందికి 2వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
- వాయిస్ టుడే యాజమాన్యం

ఆదివారం, 30 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD




# సూత్రధారి ఎవరు?

- ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ ..
- పరికరాలు కొనుగోలు చేసిందెక్కడ?
- విదేశీ పర్యటనకు ఎందుకు వెళ్లారు?
- ఎన్నికల సమయంలో ఎంతమంది ఫోన్లను ట్యాపింగ్ చేశారు
- ఆరున్నర గంటల పాటు శ్రవణ్‌రావును విచారించిన సిట్

**హైదరాబాద్, మార్చి 29:** ఫోన్ ట్యాపింగ్ కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ము మ్మరం చేసింది. ఈ కేసులో ఏ ఉన్న మీడియా సంస్థ నిర్వాహకుడు శ్రవణ్‌రావును శనివారం విచారించింది. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారు? మీ మీడియా సంస్థ ఆఫీస్‌లో సర్వర్ ఎందుకు ఏర్పాటుచేశారు? అలా ఏర్పాటు చేయమని చెప్పింది ఎవరు? మీ వద్ద ట్యాపింగ్ పరికరాలు ఎంతకాలం ఉన్నాయి? ట్యాంపిగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని నాటి ప్రభుత్వంలోని పెద్దలకు ఎలా చేరవేశారు? అంటూ ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌రావుపై సిట్ ప్రశ్నల వర్షం కురిపించింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ గిరి ఆధ్వర్యంలో సిట్ అధికారులు శ్రవణ్‌రావును దాదాపు ఆరున్నర గంటల పాటు విచారించారు. ఓ మీడియా సంస్థ నిర్వహాకుడిగా ఉన్న శ్రవణ్‌రావు.. ఫోన్ ట్యాపింగ్ సర్వర్ సహా ఇతర పరికరాలను తన ఆఫీస్‌లోనే పెట్టుకుని, నాటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల ఆదేశాలతో తతంగం అంతా నడిపారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. ఫ్యోన్ ట్యాపింగ్ అంశంపై పోలీసులు కేసు నమోదు చేయగానే.. - మిగతా 2వ పేజీలో

# కొడంగల్ పాలించే శక్తినిచ్చింది



### కుర్చీ పోయిందనే దు:ఖించే వారిని పట్టించుకోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి

### కొడంగల్ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో శేషవస్త్రాలు సమర్పణ

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**వికారాబాద్, మార్చి 29:** కొడంగల్ ప్రజలు తనకు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే శక్తిని ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కొడంగల్‌లో ఆయన పర్యటించారు. కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ 45వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం పలికారు. స్వామివారికి సీఎం రేవంత్‌రెడ్డి శేషవస్త్రాలు సమర్పించారు. సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందనే దు:ఖం ఉండొచ్చని, వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ ఓవైసీ కంటే ముందుగానే తానే లేవనెత్తానని సీఎం గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు నుంచి 25 శాతం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని, మీరు వెళ్లి ఎవ్వరినో అడగాల్సిన పనిలేదని నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం వెంట కలెక్టర్ ప్రతిజైన్ తదితరులు ఉన్నారు.

## ముస్లింలను రెచ్చగొట్టేలా అసదుద్దీన్ వ్యాఖ్యలు

- వక్ఫ్ బోర్డు అసలు మతపరమైన సంస్థే కాదు
- ఆ బోర్డులోకి ముస్లిమేతరులను చేర్చడంతోనే పారదర్శకత
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి ఎన్వీ సుభాష్



**హైదరాబాద్, మార్చి 29:** వక్ఫ్ బోర్డు సవరణలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి ఎన్వీ సుభాష్ తీవ్రంగా ఖండించారు. తప్పుదారి పట్టించే, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఒవైసీ మైనార్టీ సమాజాన్ని మోసం చేస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం అమాయక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు మోదీ ప్రభుత్వం ముస్లిం సమా జాన్ని లక్ష్యంగా చేసుకుంటోంద న్నట్టుగా ఒవైసీ తప్పుడు వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వక్ఫ్‌బోర్డును మతపరమైన సంస్థగా ఒవైసీ పేర్కొనడాన్ని సుభాష్ తప్పుబట్టారు. వక్ఫ్ బోర్డు - మిగతా 2వ పేజీలో



## 520 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి
# కీలక ఒప్పందం

### హిమాచల్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ

### పునరుత్పాదక విద్యుత్ రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడతాం

### సిమ్లాలో హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌తో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, మార్చి 29:** క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025 లక్ష్యసాధనలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 520 మెగావాట్ల హైడల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు హిమాచల్‌ప్రదేశ్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఎంఓయూను తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రక మైలు రాయిగా డిప్యూటీ సీఎం భట్టి అభివర్ణించారు. శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ బృందంతో కలిసి హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాకు డిప్యూటీ సీఎం వెళ్లారు. అనంతరం ఆ రాష్ట్ర సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కుతో భేటీ అయ్యారు. సుఖ్వీందర్ సింగ్, భట్టి సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ ఒప్పందం చేసుకున్నట్టు చెప్పారు. విద్యుత్ వనరుల విస్తరణలో ఇది మంచి పరిణామమన్నారు. జల విద్యుత్ అత్యంత విశ్వసనీయమైన గ్రీన్ పవర్ అని ఆయన పేర్కొన్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ.. ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తున్నదని చెప్పారు.


#### గ్రీన్‌పవర్ సామర్థ్యాన్ని పెంచుతాం

హిమాచల్‌ప్రదేశ్ హిమాలయ పరీవాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రమని, ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు - మిగతా 2వ పేజీలో



వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 30 మార్చి, 2025

# గురుకులాల నిర్వహణలో రేవంత్ సర్కార్ విఫలం: ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 29:** గురు కులాల నిర్వహణలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మె ల్యే హరీశ్ రావు విమర్శించారు. చిన్న జ్వరానికే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం శోచనీ యమన్నారు. గురుకులాల నిర్వహణ వైఫల్యం బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనన్నారు. నల్లవాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి నిఖిల్ మరణం బాధాకరమ న్నారు. ఈ కష్టసమ యంలో నిఖిల్ కుటుంబ స భ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తు స్తున్నట్లు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం.. రెండువేల మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదని ప్రశ్నించారు. మృతి చెందిన నిఖిల్ కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# సూత్రధారి ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. అయితే శ్రవణ్ రావు విదేశాలకు వెళ్లిపోయేనాటికి ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు లేదు. ఆ తర్వాత పోలీసులు ఏ జతచేశారు. మూడురోజుల క్రితం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన నేపథ్యంలో.. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన శ్రవణ్‌రావు శనివారం ఉదయం సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు.

**ముక్తసరిగా సమాధానాలు:** గత ప్రభుత్వంలోని పెద్దలతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న శ్రవణ్‌రావును సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారించారు. మీడియా ఆఫీస్‌లో సర్వర్ రూమ్‌లను ఏర్పాటు చేయమని ఎవరు చెప్పారని అడిగారు. ట్యాపింగ్ పరికరాలను ఎక్కడ కొనుగోలు చేశారని, దీనికి ఎవరైనా సహరించారా? సర్వర్ రూమ్‌లను ఎక్కడెక్కడ ఏర్పాటుచేశారు? మొద ట ఎఫ్ఐఆర్‌లో పేరులేకపోయినా దేశం విడిచి ఎందు కు వెళ్లారని ప్రశ్నించారు. విదేశాలకు వెళ్లేందుకు, వెళ్లిన తర్వా త ఎవరు సహకరించారని అడిగారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో కీలక నాయకుల కదలికలను తెలుసుకునేం దుకు ట్యాపింగ్ పరికరాలను ఉపయోగించారన్నది ప్రధాన ఆరోపణ. నాటి ప్రతి పక్ష పార్టీల్లోని ముఖ్య నేతల జాబితాను తయారుచేసుకొని ట్యా పిం గ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఎంతమంది నేతలతో ఫోన్ ట్యాపింగ్ జాబితాను తయారుచేశారు? ఆ డేటాను ఎక్కడ స్టోర్ చేశా రు? ఇలా వరుస ప్రశ్నలతో సిట్ అధికారులు ఉక్కిరిబిక్కి చేశా రు. అయితే కొన్ని ప్రశ్నలకు శ్రవణ్ రావు ముక్తసరిగా సమాధానాలు చెప్పినట్లు తెలిపింది. శ్రవణ్‌రావు విచారణతో ఈ కేసు విచారణలో పోలీసులు చాలా పురోగతి సాధించా రు. అయితే శ్రవణ్‌రావును మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# 520 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ హైడల్ పవర్ ఉత్పత్తికి వాతావరణం అనువుగా ఉంటుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హిమాచల్‌తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హైడల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకొని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణహిత విద్యుత్‌ను అందించాలనే అందించనున్నట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ పవర్ సామర్థ్యాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో పాటు హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాడనికి సహా యపడుతుందని పేర్కొన్నా రు. పునరుద్పాతక విద్యు త్ రం గంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడతామని చెప్పా రు. ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ము షారఫ్ ఫరూఖీ, జెన్‌కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేశ్ ప్రజాపతి, ఆ రాష్ట్ర స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి పాల్గొన్నారు.

**ఒప్పందంలోకి కీలకాంశాలు:** లి తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన ఒప్పందం లి సెలి (400 మెగావాట్లు), మియార్ (120 మెగావాట్లు) జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం లి తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 40,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యం. లి హిమాచల్ జలవనరుల వినియోగం ద్వారా, తెలంగాణ ప్రజలకు తక్కువ ఖర్చుతో పర్యావరణహిత విద్యుత్ సరఫరా థర్మల్ పవర్‌తో పోల్చినపుడు హైడ్రో విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువ తెలంగాణ జెన్‌కో రెండు ప్రాజెక్టులను నామినేషన్ పద్ధతిలో చేపడుతుంది.

# హుజూర్‌నగర్‌లో నేడు సీఎం సభ

**సన్న బియ్యం పంపిణీని ప్రారంభించనున్న రేవంత్‌రెడ్డి**
**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**
**సభా వేదికను పరిశీలించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**సూర్యాపేట, మార్చి 29:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రేషన్‌కార్డుదారు లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నేడు ప్రారంభించ నున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు నిర్వహించే సభావేదిక నుంచే సన్న బియ్యం పంపిణీ కార్యాక్రమం ప్రారంభించ నున్నారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను శనివారం అధికారులు పూర్తి చేశారు. సభావేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. సభలో ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరుగకుండా 1,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. సభకు సుమారు 50 వేల మంది వచ్చే అవకాశం ఉంది.

# టెన్త్.. జవాబు పత్రాలు చిందర వందర

## బస్సు టైర్లు.. పై నుంచి వెళ్లడంతో చిరిగిన జవాబు పత్రాల బ్యాగ్.. ఖమ్మం బస్టాండులో బస్సు టైర్ల కింద పత్రాల పార్శిల్

**హైదరాబాద్/కారేపల్లి:** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ముఖద్వారంగా భావించే పదో తరగతి పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల తరలింపుపై అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తు న్నారు. పరీక్షలు నిర్వహించామా.. జవాబు పత్రాలు పంపిం చామా.. అంతే.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఖమ్మంలో శనివారం వెలుగు చూసిన ఘటన ఇందుకు అద్దం పడు తోంది.. ఏం జరిగిందంటే..: ఖమ్మం జిల్లా కారేపల్లిలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోమట్లగూడెం (గాన్యదీనగర్)లోని హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 28న ఫిజికల్ సైన్స్ పరీక్ష ముగిశాక జవాబు పత్రాలను కారేపల్లి పోస్టాఫీస్‌లో పార్శిల్ బుకింగ్ చేశారు. అక్కడి సిబ్బంది జవాబు పత్రాలను మూడు పార్శిళ్లు చేసి బ్యాగులో సీల్ వేసి కారేపల్లి బస్టాండ్‌లో ఖమ్మం వెళ్లే బస్ కండక్టర్‌కు అప్పగించారు. బస్సు ఖమ్మం పాత బస్టాండ్‌కు సాయంత్రం చేరుకుంది. అక్కడి నుంచి ఆర్ఎం ఎస్ (రైల్వే మెయిల్ సర్వీస్) క్యాంప్ ఆఫీస్‌కు పంపించి, ఆ తర్వాత నిర్దేశిత మూల్యాంకన కేంద్రానికి చేరవేస్తారు. అయితే, శుక్రవారం సాయంత్రం జవాబుపత్రాల బ్యాగ్‌ను ఖమ్మం పాత బస్టాండ్‌లో బస్సు నుంచి కిందకి పడేయగా, డ్రైవర్ బస్సును కదిలించడంతో టైరు ఆ బ్యాగ్ పైనుంచి వెళ్లింది. దీంతో బ్యాగ్ చిరిగి కారేపల్లి మోడల్ స్కూల్‌లో పరీక్ష రాసిన విద్యార్థుల జవాబుపత్రాలు బయట పడ్డాయి. ఈ విషయం శనివారం బయటకురావడంతో కలకలం రేగింది.



**జవాబు పత్రాలన్నీ భద్రం..:** జవాబు పత్రాలు రోడ్డుపై పడిన ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో ఆర్ఎంఎస్ కార్యాలయానికి ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, డీఈఓ సోమశేఖరశర్మ వెళ్లి ప్యాకేజీలను పరిశీలించారు. జవాబు పత్రాలన్నీ భద్రంగా ఉన్నాయని, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన పనిలేదని డీఈఓ తెలిపారు. ఇదే విషయమై కారేపల్లి పోస్ట్ మాస్టర్ ఝాన్సీ లక్ష్మిబాయిని వివరణ కోరగా.. పార్సిల్ బుకింగ్ చేయడం, ప్యాకర్ ద్వారా బస్సులో వేయడమే తమ బాధ్యత అని చెప్పారు. ఖమ్మం బస్టాండ్‌లో ఆర్ఎంఎస్ వారికి బ్యాగ్ అప్పగించే వరకు కండక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోస్టల్ శాఖకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. ఈ అంశంపై విద్యాశాఖకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ నివేదిక పంపారు.

**మూడు గంటలు ఆలస్యంగా..**

ఈ వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బయటకొచ్చిన ఫొటోలను పరిశీలిస్తే బండిల్‌లోని పేపర్లు ఇప్పుదీసి మళ్లీ పెట్టినట్టుగా ఉన్నాయి. ప్రతిరోజూ పరీక్ష మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుంది. 1.30లకు జవాబు పత్రాలను పోస్టల్ శాఖకు అందజేయాలి. కారేపల్లి నుంచి ఖమ్మంకు రావడానికి గంట సమయం పడుతుంది. కానీ రాత్రి పొద్దుపోయాక ఖమ్మంకు జవాబు పత్రాలు వచ్చినట్టు తెలుస్తోంది. ఇంత ఆలస్యానికి కారణాలేంటి? ఈ ఒక్క కేంద్రమే కాదు.. జిల్లాలోని ప్రతీ పరీక్ష కేంద్రం నుంచి జవాబు పత్రాలు దాదాపు 3 గంటల ఆలస్యంగా వస్తున్నట్టు సమాచారం. ఆ మూడు గంటల్లో ఏం జరుగుతోంది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**అన్ని కోణాల్లో దర్యాప్తు**

ఘటనపై జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక తెప్పించాం. రవాణా వల్లే బండిల్ పగిలిందని కలెక్టర్ చెప్పారు. డీఈవో చేత విచారణ చేయిస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగాయా అన్న కోణంలోనూ విచారణ చేపట్టాలని ఆదేశించాం. పరీక్షలపై విశ్వాసం పెంచాల్సిన అవసరం ఉంది. **– ఈవీ నర్సింహా రెడ్డి, పాఠశాల విద్య డైరెక్టర్.**



# అధికారులు చట్టానికి లోబడి పనిచేయాలి

**మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థలాల ఎంపిక**

**నేటి నుంచి పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ**

**పెద్దపల్లి జిల్లాలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి శ్రీధర్‌బాబు**

**కమాన్‌పూర్/ రామగిరి/ మంథని, మార్చి- 29:** అధికారులంతా చట్టానికి లోబడి, జవాబుదారీతనంతో పని చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూ చించారు. శనివారం మంత్రి శ్రీధర్‌బాబు పెద్దపల్లి జిల్లా కమాన్‌పూ ర్ మండలంలో రూ.50 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన తహసీల్దార్ భవన నిర్మాణ పనులకు కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభు త్వం చేపడుతుందని చెప్పారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయ భవనాలు, మంథని డివిజన్ కేం ద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీవో కార్యాలయ నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను సూచించారు. మండల కేంద్రాల్లోనూ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడతామని.. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని, ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించారు. ఉద్యమ సమయంలో కమాన్‌పూ ర్ మండలానికి జూనియర్ కళాశాల, జేఎన్‌టీయూ ఇంజిరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ, 130/32 సబ్‌స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.

**రామగిరి మండలంలో..**రామగిరి మండలంలో రూ.65 లక్షలతో చేపట్టిన తహసీల్దార్ భవన నిర్మాణానికి, రూ.67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయ అప్రోచ్ రోడ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని ఆర్డీవో వద్ద రూ.4.5 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయ నిర్మాణ పనులకు, రూ.30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రిన్నోవేషన్ పనులకు, రూ.35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, రూ.80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేశ్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ చక్రవర్తి, ఈఈ పీఆర్ గిరీశ్‌బాబు, డీఈ నవీన్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతియాదవ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ప్రసాద్, శశిభూషణ్ కాచే, కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, ముత్తారం మండలాధ్యక్షుడు దొద్ద బాలాజీ పాల్గొన్నారు.

**రేషన్‌కార్డులపై ఉచిత సన్నబియ్యం పంపిణీ**

ఉగాది నుంచి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం పం పిణీ చేస్తున్నట్టు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్లు కట్ చేయకుండా మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

# ప్రైవేటుకు హరిత హోటళ్లు, రెస్టారెంట్లు

**టూరిజం పాలసీ అమలుపై పర్యాటక శాఖ దృష్టి**

**టెండర్లను ఆహ్వానించిన టీజీటీడీసీ**



**హైదరాబాద్, మార్చి 29:** టూరిజం పాలసీ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో పాలసీలో భాగంగా పీపీపీ మోడ్‌లో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) ఆధ్వర్యంలో నడిచే 21 హరిత హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర సముదాయాల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయిం చింది. ఈ క్రమంలో హరిత హోటళ్ల నిర్వహణ కోసం అర్హత ఉన్న ప్రైవేట్ సంస్థల నుంచి టీజీటీడీసీ టెండర్లను ఆహ్వానించింది. ఆసక్తి, అర్హత ఉన్న సంస్థలు ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఐదేళ్ల కాలపరిమితితో టీజీటీడీసీ టెండర్లకు పిలుస్తోంది. వచ్చే ఐదేళ్ల కాలానికి ప్రభుత్వం టూరిజం పాలసీని ప్రకటించిన విషయం తెలిసిందే. పాలసీ లక్ష్యాలను చేరుకోవాలంటే.. పర్యాటక శాఖకు చెందిన నివాస సముదా యాలు అధునాత హంగులతో పర్యాటకులను ఆకర్శించేలా ఉండాలి. ఈ క్రమంలో టూరిస్టులను ఆకట్టుకునేలా తీర్చిదిద్ది, నిర్వహణ బాధ్యతలను చూసుకునేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని టీజీటీడీసీ నిర్ణయించింది. టెండర్లకు అహ్వానించిన వాటిలో రాష్ట్రంలోని 21 ప్రాంతా ల్లో ఉన్న హరిత రెస్టారెంట్లు, హోటళ్లను పీపీపీ మోడ్‌లో టీజీటీడీసీ నిర్వహించనుంది.



# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం: ఒవైసీ

**హైదరాబాద్, మార్చి 29:** రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ సవరణ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ ముస్లింలు అంగీకరించరని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదానికి బీజేపీకి అవసరమైన మెజారిటీ లేదని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీశ్‌కుమార్, కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంతి చౌదరి మద్దతుతో వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతంచేసేందుకు తెచ్చిన లుటేరా (ఆస్తులు అపహరించే) బిల్లు.. వక్ఫ్ సవరణ బిల్లు అని పేర్కొన్నారు. హిందూ ఆలయ కమిటీల్లో హిందువులు, గురుద్వార కమిటీల్లో సిక్కులు, క్రైస్తవ ట్రస్టుల్లో క్రైస్తవులే సభ్యులుగా ఉండాలనే నిబంధనను అమలు చేస్తున్న నేపథ్యంలో వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు ఎలా ఉంటారని నిలదీశారు. ముస్లింల ఆస్తులు, వక్ఫ్ ఆస్తులను కాజేయడానికే కేంద్రం.. రాజ్యాంగ వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ బిల్లును తీసుకొచ్చిందని ఒవైసీ విమర్శించారు.

# ముస్లింలను రెచ్చగొట్టేలా అసదుద్దీన్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

మతపరమైన సంస్థే కాదని.. ఆస్తులకు చట్టబద్ధ రక్షణ కల్పించే వ్యవస్థగా పేర్కొన్నారు. ఓవైసీ తప్పుదారి పట్టించే వ్యాఖ్యలను పట్టించుకోవద్దని ఆయన ముస్లిం సమాజాన్ని కోరారు. విభజన సమయంలో పాకిస్థాన్‌కు వలస వెళ్లిన వారి ఆస్తులను సంరక్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదట వక్ఫ్ బోర్డును స్థాపించిందన్నారు. న్యాయవ్యవస్థను కూడా బలహీనపరిచే చట్టం ద్వారా బోర్డు అధికారాలను బలోపేతం చేసిందే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని ఆరోపించారు. మతపరమైన రాజకీయ పార్టీకి నాయకత్వం వహిస్తూనే లౌకి కవాదం గురించి ఇతరులకు ఉపన్యాసా లివ్వడం ఎంఐఎం పార్టీకే చెల్లుతుందన్నారు. ఏఐఎంఐఎంలో ఇత్తెహాదుల్ – ముస్లిమీన్ పేరిట ఉన్న మతపరమైన గుర్తింపును ఎందుకు తొలగించకూడదని ఎన్నికల కమిషన్ గతంలో ఆ పార్టీని ప్రశ్నించిందని.. అలాంటి మత ఆధారిత పార్టీకి నాయకత్వం వహిస్తూనే ఒవైసీ లౌకికవాదం గురించి వారు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అందరికీ న్యాయం అనేది బీజేపీ విధానమని.. ప్రధాని మోదీ ప్రభుత్వం ముస్లిం సమాజంలోని అత్యంత పేదలకు సాధికారత కల్పించడానికి ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు పాలకమండలిలో ముస్లిమేతరులను అనుమతించడం వల్ల పారదర్శకత పెరు గుతుందని, స్వార్థ ప్రయోజనాల దోపిడీని అరికట్టేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. వక్ఫ్ ఆస్తులను ధ్రువీకరించడంలో జిల్లా కలెక్టర్ పాత్రను ఒవైసీ వ్యతిరేకించడం అక్రమాలను అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. వాస్తవానికి వక్ఫ్ ఆస్తులలో ఎక్కువ భాగం చెల్లుబాటయ్యే భూమి రికార్డులే లేవని.. ఒవైసీకి కూడా ఈ విషయం తెలుసని వ్యాఖ్యానించారు.

# నీటి నిల్వలను కాపాడి.. భవిష్యత్తు తరాలకు అందించాలి..
# సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అందరి నినాదం కావాలి

### ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

### ఉప్పల్ లో ఘనంగా వరల్డ్ వాటర్ డే కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– నీటి నిలువలను కాపాడుతేనే భవిష్యత్ తరాలకు నీటిని అందించిన వారిగా మిగులుతామని ఉప్పల్ కార్పొరేటర్ మందుమూల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నీరు అనేది భవిష్యత్తులో అత్యంత విలువైనదిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు.నీటిని ఎంత పొదుపుగా మనం వాడుకుంటే.. భవిష్యత్ తరాలకు అంత నీటిని అందించిన వారిగా చరిత్రలో మిగిలిపోతామన్నారు.వరల్డ్ వాటర్ డే ను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు ఉప్పల్ లోని ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సేవ్ వాటర్.. సేవ్ లైఫ్ అనేది అందరి నినాదం కావాలన్నారు.భూమి పైన గాలి ఎంత ముఖ్యమో..నీరు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి డీజీఎం రజనీకాంత్ రెడ్డి, సత్యనారాయణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, సోమ్ బాలమణి,నాగారం వెంకటేష్,మాసెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, మధు చారి, ముదిగొండ రవి, మంద సుమన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,హరి యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, గిరి ముదిరాజ్, బాబి,పాల్గొన్నారు.



## "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంగీకారమైన సన్నాహక సమావేశం

కుత్బుల్లాపూర్ మార్చ్ 29(వాయిస్ టుడే): ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ,మహాత్మా గాంధీ మరియు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కొంపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ అధ్యక్షతన కొంపల్లి మల్టీపర్పస్ హాల్ లో మరియు 131 డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ ,132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్యక్షతన టి.ఎన్.ర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో,ముఖ్య అతిధులుగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ మరియు సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి.... నిరుపేదల పాలిటి పెన్నిధి...

కుత్బుల్లాపూర్ మార్చ్ 29(వాయిస్ టుడే): చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రజితపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ డివిజన్ లోని శేషసాయినగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శనివారం శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం,ఏ శ్రీనివాస్ రెడ్డి ,పవన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులను రజితపరమేశ్వర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం మోహన్ రెడ్డి,నరసయ్య, భీమ నాయక్,వెంకటేశ్వర్ రెడ్డి, విప్లవ్ రెడ్డి ,ప్రశాంత్ ,నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సందీప్,యాదవ్ రెడ్డి, వేణుగోపాల్రెడ్డి,హనుమంతరావు,హనుమంత్ ,రఘు ,రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అమావాస్య సందర్బంగా ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూడా ఉన్నారు. కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ అన్నదాన కార్యక్రమం పాల్గొని భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, బిజెపి నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మణికొండ 29 మార్చ్ (వాయిస్ టుడే) : మణికొండ మున్సిపాలిటీ పంచవటి కాలనీ మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్టగా ముస్లిం సోదరులు రోజాను పాటిస్తూ ఆల్లా యొక్క కృపను పొందుతూ మత సామరస్యానికి హాతీతంగా ఈ యొక్క ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ముస్లిం సోదరులకు మరియు మత పెద్దలకు అభినందనలు తెలియజేస్తూ, ముస్లింల యొక్క సమస్యలు తీర్చడంలో ముందుంటానని నాకు ఆ అల్లా యొక్క దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు, ఈ సందర్భంగా ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజు , మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకళ్ళ రామకృష్ణారెడ్డి., నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్. చిత్రపురి ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ , నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ళ శ్రీరాములు., మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బాల్ రెడ్డి., ఏర్పుల కుమార్. లక్ష్మి శ్రీ , నాయకులు శ్రవణ్ కుమార్ , విజయ రెడ్డి. గంగాధర్. సంతోష్ కుమార్ గారు, విజయ్ కుమార్ రెడ్డి (అప్పు) శివగంగ . మమ్మద్ ఇషా , కరీం భాయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు

కూకట్ పల్లి : మార్చ్ 29(వాయిస్ టుడే) ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి.ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు.నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాలలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గియాలి

### – ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్

కుత్బుల్లాపూర్ మార్చ్ 29(వాయిస్ టుడే): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం ఐదు గంటలకు పెరుగుతున్న ఎండను దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన జాగ్రత్తలు, వడ దెబ్బ తగలకుండా, ఆరోగ్య పరమైన సూచనలపై నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అథితి గా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలి, చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఎండలు పెరుగుతున్న సందర్బంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి అదనపు గంటలు చేయాలనీ అధికారులు చెప్పడం పై వారు మండిపడ్డారు.ఎండ కాలం మున్సిపల్ కార్మికులకు తరుచుగా ఉచిత వైద్య శిబిరాలు పెట్టి వైద్యం చేయాలనీ వారు కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులు ధరించే దుస్తువులు, చెప్పులు, చీపుర్లు, టోపీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో గ్రామపంచాయతిగా ఉన్నపుడు ట్రాక్టర్లతో చెత్త సేకరించే వారు అని, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత చెత్త సేకరించడం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి పోవడం వల్ల అది ఒక మాఫీయగా తయారైయింది అని, అలాగే ఉదయం షాపుల వద్ద డబ్బులు వసూలు చేయడం ప్రైవేట్ కాంట్రాక్టు వ్యక్తులకు ఇవ్వడం వల్ల షాపుల వద్ద వసూలు కూడా మాపియాగా మారుతుంది అని అన్నారు. పెద్ద, పెద్ద వెంచర్లు, అపార్ట్మెంట్ పర్మిషన్లు లేకుండా నిర్మిస్తున్న చూస్తూ ఊరుకుంటున్న మున్సిపల్ అధికారులు చిన్న, చిన్న షాపులు, తోపుడు బండ్ల వద్ద ఇరువై రూపాయలు, ముపై రూపాయలు వసూలు చేస్తున్నారు అని సిబ్బంది అంటున్నారు అని, ఆలా చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇదే విధంగా మున్సిపల్ అధికారులు కార్మికులను ఇబ్బంది పెడితే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, లక్ష్మి, అమృతమ్మ, సూపర్వైజర్ జీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి నిదర్శనం ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 29(వాయిస్ టుడే): జగదీర్ గుట్ట ఇఫ్తార్ విందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగకు ముస్లిం సోదరులు ఒక నెల ఉపవాసం ఉండి జరుపు కోనే గొప్ప విప్తార్ విందు మతసామరస్యానికి నిదర్శనం అని అన్నారు భారతదేశంలో కులాలు మతాలు విభిన్న సంస్కృతులు చాలా గొప్పవి భారతదేశ గొప్పతనం ప్రపంచానికి చాటి చెపుతామని అన్నారు ఇఫ్తార్ విందులో పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నరసింహులు ఎస్సై శంకర్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు జనార్ధన్ వివిధ పార్టీల రాజకీయ నాయకులు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద.

## జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్ మార్చ్ 29(వాయిస్ టుడే): 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.



# ఓయూలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష

## రాజ్యాంగ విరుద్ధమైన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలి: పలువురు ప్రొఫెసర్లు




సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో అధికారులు జారీ చేసిన సర్క్యులర్ రాజ్యాంగ విరుద్ధమని, దానిని తక్షణమే రద్దు చేయాలని పలువురు ఓయూ ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ధర్నాలు, నిరసనలను నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకొని, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎస్సీ. ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ హాజరై పూల మాల వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించి నిలిచి బాధితులకు భరోసా ఇచ్చే గొప్ప చరిత్ర ఉస్మానియా సొంతమని పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక నిర్బంధాలను ధిక్కరించి, తెగువతో పోరాడింది ఉస్మానియా యూనివర్సిటీ అని గుర్తు చేశారు. మూడేళ్ల అధికారంలో ఉండే వైస్ చాన్సలర్ రాజ్యంగా విరుద్ధంగా సర్కులర్ ఇవ్వడం పరిపాలనలో అజ్ఞానాన్ని సూచిస్తుందని అన్నారు. విశ్వ విద్యాలయాలు భావ సంఘర్షణ కేంద్రాలని, మేధో మధనాలకు, చర్చలకు విశ్వ విద్యాలయం అంతర్భాగమని తెలిపారు. వర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు, వర్సిటీలు ముందుకు రానపుడు విద్యార్థులు తమ నిరసనను వ్యక్తంచేస్తారని, దానిని మానవతా దృక్పథంతో వర్సిటీ అడ్మినిస్ట్రేషన్ చూడాలని అన్నారు. నేడు ఓయూ లో దానికి విరుద్ధంగా పాలన సాగుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంలో జోక్యం చేసుకొని విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తామనే హామీ పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. రైతు చట్టాల విషయంలో, లగచర్ల ఘటనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని వెనకకి తీసుకున్నట్లె, సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఓయూ లో ఉద్యమాలను నిషేధిస్తూ సర్క్యులర్ వచ్చిన నేపద్యంలో రాజ్యాంగ విరుద్ధమైన ఈ సర్క్యులర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి బహిరంగం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ , డి.బి.ఎస్ ఏ, బి.ఆర్.ఎస్ వి, టి.ఎస్.యూ, ఎం.ఎస్.ఎఫ్, అంసా,ఎస్.ఎస్.యూ, జె.వి.ఎస్, స్పోర్ట్స్ ఫెడరేషన్, డి.ఎస్.యూ, ఏ.ఐ.డి.ఎస్.ఓ, ఎస్.ఎస్.ఎఫ్, జనసేన విద్యార్థి విభాగం, తెలంగాణ గిరిజన శక్తి, బి.ఎస్.ఎఫ్, ఏ.ఎస్.యూ, ఓయూ జాక్, టి. డి.ఎస్.ఎఫ్, ఎం.ఎస్. యూ, ఎం.ఎస్. ఏ., తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## గుట్ట మీది రాఘవేంద్ర పుట్టినరోజు సంబరాలు

రాజేంద్ర నగర్ 29 మార్చ్ (వాయిస్ టుడే): మణికొండ మున్సిపాలిటీ నాయకులు గుట్టమీది రాఘవేందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్., మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి.నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు., మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బాల్ రెడ్డి , ఏర్పుల కుమార్ , లక్ష్మి శ్రీ. మరియు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..



## ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ

కూకట్ పల్లిబీ, మార్చ్ 29(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ 117లో ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ 43ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ 117లో ని గుడ్ షెడ్ రోడ్ లో మరియు శ్రీహరి నగర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘన్మంగా జరిగాయి. ఈసందర్భంగా నేతలు పార్టీ ఆవిష్కరణ చేసి ప్రజల కు మిఠాయిలు పంచి పెట్టారు. ఈకార్యకమంలో నేతలు కొత్త పల్లి రాముగౌడ్ పద్ద వాసుదేవ రావు జంకుడు రామారావు అనిల్ మల్లేష్ యాదవ్ గణపతి మల్లేష్ గుప్తా కేఎన్ఆర్ నగేష్ సరస్వతి కోటి మండల వేణు బాలయ్య రమణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణి చేసిన చైర్మెన్ విద్య కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్నా శివారెడ్డి

కూకట్‌పల్లి, మార్చ్ 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల లో విద్యార్థులకు ఫౌండేషన్ ఛైర్మెన్ మరియు తెలంగాణ విద్య కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్నా శివాఃరెడ్డి మరియు అంతర ఫౌండేషన్ సభ్యురాలు కందాడి పద్మ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందాడి సుదర్శన్ రెడ్డి షూస్ పంపిణి చేసిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు



కూకట్‌పల్లి, మార్చ్ 29(వాయిస్ టుడే): శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి, పులుపు, చేదు, వగరులాగా జీవితం సమ్మిళితమైందని, కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చితంగా ఉండే ఉంటుందని దానిని అన్వేషించి ముందుకు సాగాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, మార్చ్ 29(వాయిస్ టుడే) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గం సర్కిళ్ల పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్ల పరిధిలోని ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆకాక్షించారు. తీపి, చేదు, వగరు వంటి షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారపు అలవాట్లకు అద్దం పడుతుంది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని, భవిష్యత్యులో పేద ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.



## టిడిపి ఆవిర్భవ దినోత్సవం

### పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

### పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని ఉద్ఘటన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే ) మార్చ్ 29 ః తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది జవహర్ నగర్ ప్రాంతంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి పక్కన ఉన్న టిడిపి కార్యాలయ స్థలంలో పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ పథకాన్ని ఎగరవేసి పండుగ వాతావరణం నెలకొల్పారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ జవహర్ నగర్ ను గ్రామపంచాయతీ ప్రాంతంగా తీర్చిదిద్ది నేడు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి పునాది వేసిన ఘన కీర్తి తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు నేడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో ఉన్న టిడిపి నాయకులను కార్యకర్తలను ఏకం చేసి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## సైనిక బలగాలను, యువతను, ప్రజలను మారణ హోమం నుండి కాపాడాలి

### కలర్స్ ఆఫ్ నక్సలిజం సదస్సులో పలువురు వక్తలు

సికింద్రాబాద్,మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): నక్సలిజాన్ని రూపుమాపి మన దేశ యువతను, సైనిక బలగాలను, పౌరులను నక్సలిజం పేరు మీద జరిపే మారణహోమం నుండి కాపాడుకుందామని పలువురు వక్తలు సూచించారు. అడవుల్లో ఉండే నక్సలైట్లు తమ పంతా మార్చుకొని అర్బన్ నక్సలైట్ల పేరు మీద మేధావుల ముసుగులో తిష్ట వేశారని, ఇది నేటి యువతపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. శనివారం రోజు ఓయూ పీజీ ఆర్ ఆర్ సిడిఈ ఆడిటోరియంలో మార్టైర్స్ మెమోరియల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎంఎంఆర్ఐ) ఆధ్వర్యంలో చేంజింగ్ కలర్స్ ఆఫ్ నక్సలిజం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లోక్ సత్తా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ, మాజీ డిజిపి అరవింద్ రావు, మాజీ ఐఏఎస్ దాసరి శ్రీనివాసులు, సామాజిక సమరసత అఖిల భారత సంయోజక్ శ్యాంప్రసాద్, నెహ్రూ యువ కేంద్ర మాజీ ఉపాధ్యక్షులు పెరల శేఖర్ రావు, ఎంఎంఆర్ఐ అధ్యక్షులు పుట్టి మురళి మనోహర్, కార్యదర్శి రంజిత్ మోహన్ తదితరులు హాజరై మాట్లాడారు. ఎంఎంఆర్ఐ 1991డిసెంబర్ నెలలో స్థాపించబడిందని, ఈ సంస్థ నక్సల్స్ బాధితులు , అమరవీరుల గురించి రీసెర్చ్ చేస్తుందని చెప్పారు. ఐక్యత,శాంతి లేకుండా స్వేచ్ఛ సాధ్యం కాదన్నారు . ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మమ్మల్ని మనమే పాలించుకుంటు రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని గుర్తు చేశారు. అటువంటి రాజ్యాంగం ద్వారా ఏర్పడిన ప్రభుత్వాలను కూలదోసి తుపాకి రాజ్యాన్ని స్థాపిస్తాం అనడం మూర?త్వం అని అన్నారు. నక్సలైట్లను, పోలీసులను గుర్తుపెట్టుకుంటున్నాం కానీ వారి మధ్యలో నలిగిపోయిన గిరిజనులను గుర్తించలేకపోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. నక్సలైట్లు ఇన్ ఫార్మర్ల నెపంతో చాలామంది గిరిజనులను అంతం చేశారని పేర్కొన్నారు. ప్రజలను చైతన్యం చేయాలనుకునే చాలామంది అధికారులను నక్సలైట్లు అంతం చేశారని చెప్పారు. ఇప్పటికీ యూనివర్సిటీల్లో ఎక్కువ భాగం ప్రొఫెసర్లు వామపక్ష భావజాలం చెందినవారు ఉన్నారన్నారు. నక్సలిజాన్ని అంతమొందించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం



సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్ శనివారం పలువురు రైల్వే అధికారులతో కలిసి రైల్వే స్టేషన్ను సందర్శించారు. "అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద, ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించడానికి వాటిని వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి సుమారు రూ. 27.61 కోట్ల వ్యయంతో మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిని చేపట్టారు. ఇప్పటివరకు ప్రతిపాదిత పనులలో 70శాతం పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు వేగంగా జరగడంతో పాటు పనులు పురోగతిలో ఉన్నాయి .ఈ సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రయాణీకుల సజావుగా రాకపోకలను నిర్ధారించడానికి హైదరాబాద్ డివిజన్ అధికారులు చేపట్టిన సమగ్ర చర్యలను కూడా ఆయన సమీక్షించారు . స్టేషన్ లో గణనీయమైన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన పునరాభివృద్ధి పనుల దృష్ట్యా తగిన భద్రతా మెరుగుదల , ప్రయాణీకులకు ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు చేపట్టాలని జీఎం అధికారులకు సూచించారు.

## ఓయులో కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం....



సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని చేసిన ఏకగ్రీవ తీర్మానానికి కృతజ్ఞతగా శనివారం రోజు ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బట్టి విక్రమార్క కి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ కి పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ ల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఇందిరా గాంధీ గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తే, నేడు రాహుల్ గాంధీ నేతృత్వంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం బిల్లును పంపడం గిరిజన జాతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ట్రైబల్ జేఏసీ కోఆర్డినేటర్ తేజావత్ నాగ నాయక్, ప్రతాప్ నాయక్, ధరావత్ శంకర్ నాయక్, తేజావత్ ప్రవీణ్ నాయక్, బానోతు నవీన్ నాయక్, రమేష్ నాయక్, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

## హౌసింగ్ సమస్యలు పరిష్కరించాలి

### అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశం....

సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో హౌసింగ్ స్కీం కు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ స్కీం ల పై శనివారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఓ సమీక్షా సమావేశం జరిగింది. లాలాపేట లోని చంద్ర బాబు నగర్ లో గతంలో నిర్మించిన ఇళ్ళు శిథిల స్థితికి చేరిన పరిస్థితి పై పద్మారావు గౌడ్ అధికారుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. అపాయకరంగా ఉన్న ప్రాంగణాల్లో ప్రజలు నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయినగర్ లో నిర్మాణం పనుల్లో జాప్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా మరాఠా బస్తీ లో కొత్త ఇళ్ళను నిర్మించాలని, దోభీ ఘాట్, సుబాష్ చంద్ర బోస్ నగర్, ఆజాద్ చంద్ర శేఖర్ నగర్ లలో లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించాలని సూచించారు. హమాలి బస్తీ లో వివాదాలు పరిష్కరించాలని, శాస్త్రి నగర్, లబ్ది బస్తీల్లో శిథిల స్థితి చేరిన భవనాల పునర్నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ హౌసింగ్ సెల్ ఏ.ఈ. క్రాంతి, అధికారులు మల్లికార్జున్, కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ అందాల పోటీలు ఎవరికి..? ఎవరి కోసం...?

**మహిళలను తల్లి,చెల్లిగా గౌరవించే దేశంలో అర్ధ నగ్న సౌందర్యంతో కొలిచి మిస్ వరల్డ్ ప్రకటించే పోటీలను ఈ దేశపు మహిళలు సహించరు....**

**మిస్ వరల్డ్ 'అందాల పోటీల వ్యతిరేక సదస్సు....**




సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రమైక జీవన సౌందర్యానికి ప్రాధాన్యత నిచ్చే మహిళలను తల్లిగా, చెల్లిగా గౌరవించే ఈ దేశంలో అర్ధ నగ్నంగా, అంగాంగం కొలిచి సౌందర్య వతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను ఈ దేశపు మహిళలు ఎంత మాత్రం సహించరనీ, ఇది వారి ఆత్మ గౌరవానికి భంగకరమైనది ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, పిఓడబ్ల్యు సంధ్య లు అన్నారు. శనివారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మిస్ వరల్డ్ 'అందాల పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు లో వారు మాట్లాడుతూ.... మిస్ వరల్డ్ అందాల పోటీలు ఎవరికి? ఎవరి కోసం ? అని ప్రశ్నించారు. ప్రపంచీకరణ తర్వాత కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులను లాభసాటిగా అమ్ముకోవడానికి అతి పెద్ద మార్కెట్ అయినా భారతదేశ వైపు దృష్టి సారించాయనీ, మన దేశపు మహిళలు ఐశ్వర్య రాయ్, సుస్మితాసేన్, యుక్తాముఖి, ప్రియాంక చోప్రా, డయానా హెడెన్, మానుషి చిల్లర్లను మిస్ వరల్డ్ గా ఎన్నుకోవడం యాదృచ్ఛికమేమీ కాదనీ అన్నారు. 'మిస్ వరల్డ్ ' ప్రపంచ సుందరి పోటీలు 2025 మే నెలలో హైదరాబాదులో జరగనున్నట్టు తెలంగాణ టూరిజం ,హెరిటేజ్ మరియు సాంస్కృతిక శాఖ ప్రకటించిందనీ, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధినేత జూలియా మెర్లీ తదితరులు తెలంగాణ కు ముఖ్యంగా హైదరాబాదుకు ఉన్న ఘన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిగణలోకి తీసుకొని అందాల పోటీలకు వేదికగా నిర్ణయించామన్నారనీ, తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రదర్శనకు కోట్లాది రూపాయలను కేటాయిస్తూ ఇది రాష్ట్రానికి చాలా లాభదాయకమని రెవెన్యూ జనరేటింగ్ ప్రాజెక్ట్ అని దండోరా వేస్తున్నారనీ, ఇది తెలంగాణా పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని, తెలంగాణ ఆహారం, పర్యాటకం, చేనేత వస్త్రాలు, పెట్టుబడులు వంటి రంగాలలో అభివృద్ధికి ఇది అవకాశమని ఊదర గొట్టడం తెలంగాణ మహిళలకు అవమానకరమని ముఖ్యఅతిథిగా పాల్గొన్న రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. నిజమైన అందానికి నిర్వచనం పాలకులకు చెప్పగలరా, పాలిషింగ్ లు, స్పాలు చేసుకుని మెరుగులు దిద్దుకుని, పూతలు పూసుకున్న అందాలని ఆరబోసుకోవడమే, అంగాంగప్రదర్శనలు చేయడమే మహిళలకు గర్వకారణమా అని ఆమె ప్రశ్నించారు. మట్టి మనుషుల నిజమైన అందాలు గ్రామాలకు, అడవులకు వెళ్తే కనిపిస్తాయి, శ్రమ సౌందర్యం. తెలియని పాలకులు అందాలకు ఇచ్చే నిర్వచనం కార్పొరేట్ల ప్రయోజనాలకు లోబడి ఉంటుంది అని ఆమె ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో పోరాట చరిత్ర గలదనీ, నైజాం రాజులకు, దొరలకు, భూస్వాములకు, యూనియన్ సైన్యానికి, వడ్డీ వ్యాపారస్తులకు ఎదురొడ్డి నిలిచిన సాయుధ రైతాంగ పోరాట వారసత్వం ఈ నేల సొంతం అని, వడిసెల రాళ్లతో గుత్పలతో రజాకారులపై తిరగబడ్డ ఆత్మస్థైర్యం ఇక్కడి మహిళలదనీ అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచినా ఇంకా 26% అక్షర జ్ఞానానికి దూరంగా, పేదరికంలో 143 దేశాలలో 136వ దేశంగా ,ఆకలి సూచీలో 116 దేశాల్లో 101 గా ఉన్న ఈ దేశంలో, 80 కోట్ల మంది ప్రజలు ఆహార భద్రత పథకంలో రేషన్ బియ్యం కొరకు ఎదురుచూస్తున్న మన దేశంలో ఈ అందాల పోటీలు ఎవరికోసం ? అని ప్రశ్నించారు. కృత్రిమ సాధనాల ద్వారా రంగు,ఎత్తు పెంచుకోవచ్చు అన్న భ్రమలను మహిళల్లో, పిల్లల్లో, యువతలో పెంపొందించడమే లక్ష్యంగా అడ్వర్టైజ్మెంట్లకు పనికొచ్చే అందాల భామలను ఫ్యాషన్ ప్రపంచం ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుంటు నాయన్నారు. అండర్ వేర్లు, మోటార్ బైకులు, సాఫ్ట్ డ్రింకులు ఒకటేమిటి సమస్త వస్తువులకు అర్థనగ్న భామల బొమ్మలేనాని, కోట్ల రూపాయల రిమ్యునరేషన్ తీసుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ఈ ప్రచారాల చట్రం నుండి తప్పించుకోవటం అసాధ్యం అనీ, కార్పొరేటు వ్యాపార సంస్థల ప్రచారానికి స్థానిక ఉత్పత్తులు, చేతివృత్తులు అంతరించి పోయాయని, ఇదొక ప్రమాదకరమైన పరిస్థితి, అస్తిత్వాలను తుడిచి పెట్టేస్తుందన్నారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చుతో గ్రామీణ హాస్టల్లల్లో, పాఠశాలల్లో మంచినీళ్లు , టాయిలెట్ సౌకర్యాలను, వైద్య సౌకర్యాలను, చారిత్రక ప్రదేశాలలో వసతులను, భద్రతను మెరుగుపరచవచ్చున్నారు. మహిళలకు, యువతకు వ్యాయామ శాలలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేయవచ్చునీ, పనిలో శిక్షణ, పని నైపుణ్యాలను పెంచవచ్చున్నారు. నిరర్థకమైన అందాల ప్రదర్శనల బదులు క్రీడా నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు,శ్రమ సమర్థతల ప్రదర్శనలు ఏర్పాటు చేయవచ్చునీ, పరిశుభ్రమైన పరిసరాలు, కలుషితం కాని ఆహారం, ఆటపాటలు, వ్యాయామంతో ఆరోగ్యంగా ,దృఢంగా ఉండటం వలన ఉత్పాదకత పెంచి దేశ అభివృద్ధిలో భాగస్వాముల మౌదాం అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరిగే ఈ అందాల పోటీలను రద్దు చేయనట్లయితే అడ్డుకోవడానికి ఐక్య ఉద్యమాన్ని నిర్మించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతి పని నైపుణ్యాలని,ఇప్పుడు జరుగుతున్న అందాల పోటీలు క్రీమీ సెక్షన్ వని,ఈ అందాల భామలను గంటసేపు ఉపాధి హామీ పనికి పంపిస్తే వాళ్ళ అందం ఏమిటో తెలిసి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పి ఓ డబ్ల్యు అనసూయ, ఐద్వా ఆశాలత, స్వరూప, జ్యోతి, శ్రీదేవి,లావణ్య, స్త్రీవిముక్తి, శాంత, జ్యోతి,మల్లు లక్ష్మి, శిరోమణి, జయ, వి .సంధ్య, జి. ఝాన్సీ లు ప్రదీప్, జాన్, మహేష్, సత్య, తేజ, జ్యోతి వహీద్,అంబిక, అనిల్, సరిత, గిరిజ, జాన్,శివబాబు, హేమలత , మమత , అరుణ, వివిధ మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఓలా ఉబెర్, రాపిడో ల శ్రమ దోపిడిని అరికట్టాలి... క్యాబ్ డ్రైవర్స్ డిమాండ్

సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ఓలా ఉబర్ రాపిడో సంస్థలు చేస్తున్న శ్రమ దోపిడిని వెంటనే అరికట్టాలని తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధంగా వ్యాపారం చేస్తున్న ఇతర రాష్ట్రాల టాక్స్ ప్లేట్ వాహనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.క్యాబ్ డ్రైవర్ల హక్కుల సాధన కొరకై తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో క్యాబ్ డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్లు సతీష్, బత్తుల ప్రసాద్, ఉలువల సాగర్, వినోద్, సాయికిరణ్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల క్యాబ్ ల వల్ల స్థానిక తెలంగాణ హైదరాబాదులో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిఏ చట్టాలను ఉల్లంఘించి స్థానికంగా వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం రవాణా వ్యవస్థ ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఓలా ఉబర్ రాపిడో కంపెనీలను అరికట్టి తెలంగాణ డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని కోరారు. అలానే డ్రైవర్ల సమస్యలు డిమాండ్లు హక్కులను నెరవేర్చాలని, లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని స్తంభింప చేసి నిరవధిక సమ్మె చేపట్టి డ్రైవర్లు ఐక్యతను చాటి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, బానోత్ రమేష్, హనుమంతు, శ్రీకాంత్, రాజు, ప్రభాకర్, జానయ్య, శ్రీనివాస్, రాము నాయక్, ఆనంద్, అజయ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## గీతం అధ్యాపకుడు ఆదిశేషయ్యకు లలితకళల్లో పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని కళలు, ప్రదర్శనా కళల విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆదిశేషయ్య సాడే లలిత కళలలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టా పొందారు. పంజాబ్, పగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్ పీయూ) దీనిని ప్రదానం చేసింది. 'జానపద మూలాంశాలు: ఆంధ్రప్రదేశ్ లో తోలుబొమ్మలాట కళారూపాల అభివ్యక్తి' అనే శీర్షికతో ఆయన చేసిన సంచలనాత్మక పరిశోధన, ఎల్ పీయూలోని లలిత కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వేశ్వరి తివారీ మార్గదర్శనంలో జరిగింది. తోలు బొమ్మల కళ గొప్ప వారసత్వం సాంస్కృతిక ప్రాముఖ్యతను అన్వేషించడానికి ఆదిశేషయ్య తన పరిశోధనను అంకితం చేశారు. ఈ సాంప్రదాయ కళను నిర్వచించే సంక్లిష్టమైన జానపద మూలాంశాలు, స్పష్టమైన కథ చెప్పే సంప్రదాయాలు, ప్రతీకాత్మక కళాత్మకతను ఆయన అధ్యయనం పరిశీలించి, దాని చారిత్రక ఔచిత్యం, కళాత్మక పరిణామంపై తాజా దృక్కోణాలను అందిస్తోంది. ఆదిశేషయ్య పీహెచ్.డీ. పట్టాను సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ సన్నీ జోస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించి, లలిత కళల రంగానికి ఆదిశేషయ్య చేసిన సేవలను వారు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా,చీరల పంపిణీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పటాన్చెరు లయన్స్ క్లబ్ ఫౌండర్ జైపాల్ ముదిరాజ్ పాల్గొని, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, రంజాన్ అనేది త్యాగం, భక్తి, సహనానికి ప్రతీక. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు మా వంతు సహాయం అందించేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాము అని పృథ్వీరాజ్ తెలిపారు. MDR ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా మీ మద్దతుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు. ఈ పవిత్ర మాసం మీకు మీ కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలతో సుఖశాంతును కలగాలని, ఆనందం,జీవితం గడపాలని పృథ్వీరాజ్ అన్నారు.



## పేదల వైద్య సేవలకు సహకారం: పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) ను నిరుపేదల వైద్యానికి ఉపకరించేలా కృషి చేశామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 60 మంది రోగులకు సీ.ఎం.ఆర్.ఎఫ్. ద్వారా మంజురైన చెక్కులను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ శనివారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తున్న ఫ్రెండ్లీ ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి ) కంటోన్మెంట్ ప్రాంతంలో క్రీడా మైదానాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 24 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. కారా?నా పోలీస్, కంటోన్మెంట్ మీడియా జట్ల మధ్య 20 20 క్రికెట్ మ్యాచ్ ఏ వో సి సెంటర్లోని టాపర్ స్టేడియంలో శనివారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే వివరించారు. పోలీసు, మీడియా క్రీడాకారులు కలిసి క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే తో పాటు తిరుమలగిరి ఏసీపీ రమేష్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ డి శ్రీనివాస్, తదితరులు మ్యాచ్ ను వీక్షించారు. కారా?నా సిఐ రామకృష్ణ. ఎస్సైలు లకన్ రాజ్, రవికుమార్ , నరేష్, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ రమేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, హరిబాబు, శ్రీరామ క్యాటర్స్ ప్రతినిధి, నాగభూషణం రెడ్డి, మీడియా టీం కెప్టెన్ వంశీ, సుధీర్, ఎల్లేష్, వెంకటేష్, మాణిక్యాల రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యోగులు బాధ్యతతో పాటు ఉల్లాసంగా ఉండాలి

### ఎఫ్. సి. ఐ. జనరల్ మేనేజర్ జి ఎన్ రాజు....

సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగస్తులు ఎంత పని భారమైన విధుల్ని బాధ్యతగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్సీఐ జనరల్ మేనేజర్ జి ఎన్ రాజు అన్నారు. అదే సందర్భంలో పని ఒత్తిడితో మానసికంగా కృంగిపోకుండా ఉల్లాసంగా ఉండాలని కోరారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తార్నాక డివిజన్ ఆఫీస్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఇంటర్ డివిజనల్ కల్చరల్ ఫెస్ట్ 2025 శనివారం ముగింపు కార్యక్రమానికి జిఎన్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రోహిత్ గార్గ్, ప్రదీప్ జవల్కోటే హాజరై మాట్లాడారు. ఉద్యోగుల్లో చైతన్యం ఐక్యత బాధ్యత కలిగించడానికి ఈ ఫెస్ట్ ఎంతో గానో ఉపయోగ పడుతుందన్నారు. ఇలాంటి ఈవెంట్స్ లో ఉద్యోగులు పాల్గొంటే శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా చురుగ్గా ఫిట్టుగా ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఏడు జిల్లాల ఉద్యోగులు, కేంద్ర కార్యాలయం సిబ్బంది ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు పాడిపంటలు రైతులను ఉద్దేశించి చేసిన స్క్రిప్ట్ ఎంతో ఆకట్టుకుంది. డివిజనల్ మేనేజర్ మృత్యుంజయ కుమార్, గజానంద్ తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.



## బీసీల పోరు గర్జన సభను విజయవంతం చేయాలి

**మని మంజరి సాగర్**

**ఓ యూ లోబిగోడపత్రిక ఆవిష్కరణ**

సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఢిల్లీలో ఏప్రిల్ 2న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల పోరు గర్జన సభకు బీసీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మనీ మంజరి సాగర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు

ఆర్ట్స్ కళాశాల వద్ద గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మణి మంజరి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడిచిన బీసీలకు ఒక దశా దిశా లేదన్నారు. ఇప్పటికీ మాకు ఏమి ఇస్తారు, మాకు ఏమి ఇస్తారు అంటూ బీసీలు అడుక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జెండాలు మోసి ఓట్లు వేయించుకోవడానికి బీసీలను వాడుకుంటున్నారని మండిపడ్డారు. చట్టసభల్లో, రాజకీయాలలో, విద్యలో బీసీలను అనగదొక్కతూ అగ్రవర్ణాల వారు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కూడా ఏ బిసి నాయకుడు ముఖ్యమంత్రి కాలేదని అన్నారు. చట్టసభల్లో బీసీ మహిళలకు కూడా అవకాశాలు రాకుండా పోయాయని అన్నారు. ప్రస్తుతానికి చూసుకుంటే బీసీ మహిళా మంత్రి ఒక్కరే ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన కూడా అందులో మహిళలకు సబ్ కోటా ఇవ్వలేదన్నారు. 33% రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి మహిళల గురించి పార్లమెంట్ లో ఉన్న ఎంపీలు అందరూ ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించి పార్లమెంట్లో బిల్లు పాస్ చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్లో కూడా ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో తారకేశ్వరి, సమత, శైలజ, గౌతమి, లత, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ హమాలీ పోర్టర్స్ కూలి రేట్లు పెంచాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి అజిత్ పాషా**

**బస్సు భవన్ ముందు టి.జి.ఎస్.ఆర్టిసి లైసెన్సు పోర్టర్స్ యూనియన్ ధర్నా**

సికింద్రాబాద్, మార్చి 29 (వాయిస్ టుడే ప్రతినిధి): నిజాం కాలంలో ఆర్టీసీ సంస్థ ఏర్పడిందని, అప్పటినుండి సంస్థలో హమాలీ వ్యవస్థ కొనసాగుతున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి అజిత్ పాషా అన్నారు. గత అనేక సంవత్సరాలుగా అమలు అవుతున్న బస్తా రేటు ను 2023 సంవత్సరంలో పది రూపాయలు ఉన్నటువంటి బస్తా రేటును ఐదు రూపాయలకు తగ్గించటం తీవ్ర అన్యాయం అన్నారు. పెరుగుతున్నటు వంటి ధరలకు అనుగుణంగా 15 రూపాయల పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి.జి.ఎస్ ఆర్టిసి లైసెన్సు పోర్టర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో కూలి రేట్లు ను పెంచాలని డిమాండ్ చేస్తూ బస్ భవన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో సంస్థలో రవాణా సంస్థ లాభదాయకంగా నడుస్తున్నాగానీ కార్మికుల కూలీ రేట్లు మాత్రం సగా ని సగం తగ్గించడం ద్వారా వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలీ రేట్లను పెంచే వారిని ప్రస్తుతం కార్పొరేషన్ ద్వారా నడుస్తున్న కార్గో లో కార్మికుల శ్రమ దోపిడి జరుగుతున్నదని విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ హమాలీ లకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 20 శాతానికి తగ్గకుండా కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి పోర్టర్ కార్మికుడికి రెండు జతల యూనిఫారం సంస్థ ద్వారా ఇవ్వాలని, కార్మికులకు రెస్టు రూమ్ లు డిపో లలో ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టీసీ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలపై హెల్త్ కార్డులు ఇవ్వాలని, పోర్టర్స్ కు వారి కుటుంబాలకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, కమతం యాదగిరి, బొడ్డుపల్లి కిషన్, జి దాసు, వి పోచయ్య, కే కొండయ్య ఇ దశరథ్, కే చంద్రమౌళి, జి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 30 మార్చి 2025



## రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమ ఉద్దేశం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- జై బాపు జైభీం జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించానున్నారు. ఈ మేరకు బొమ్మలరామారం మండలం యావపూర్ గ్రామంలో జైబాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమ ఇంఛార్జి బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు అంబెద్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు. బొమ్మలరామారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు..



## న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 29 : ప్రతి విద్యార్థి జ్ఞానతృష్టతో ఉన్నప్పుడే బావి భారత విజ్ఞాన శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని 40,వ డివిజన్ కార్పోరేటర్ మరుపల్ల రవి అన్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతం కరీమాబాదులో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ మరియు ఓపెన్ హౌస్ కార్యక్రమాలను ప్రారంభించి అయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత ప్రారంభోపన్యాసం చేస్తూ ఓపెన్ హౌస్ కార్యక్రమం అనేది విద్యార్థుల మూర్తిమత్వ వికాసం అని ఒక తెరిచిన పుస్తకం లా ప్రతి విషయాన్ని కూలంకషంగా తెలుసుకోవడానికి ఆటపాటలతో సరదాగా విద్యార్జన జరుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ శ్యాం ప్రత్యేక అతిదిగా హాజరై సైన్స్ యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. వడుప్సా జిల్లా సెక్రటరీ బిల్లా రవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే అన్ని విషయాలలో ముందుండాలని అన్నారు .జిల్లా కోశాధికారి జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చదువుల ద్వారానే సాధ్యమవుతాయన్నారు. గిజు బాయ్ వ్యవస్థాపకులు మహేందర్ మాట్లాడుతూ ఒక ప్రత్యేకమైన అంశాన్ని వివిధ భాగాలుగా అర్థవంతంగా నేర్చుకోవడానికి గిజుబాయి సహకరిస్తుందని అన్నారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ లో సుమారుగా 140 ఎగ్జిబిట్స్ ప్రదర్శితం అయ్యాయని అన్నారు. వేర్వేరు విషయాలలో ప్రదర్శనలు నిర్వహించామన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద ముస్లింలకు కిరాణం సరుకులు అందజేత

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 29: తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ జబ్బర్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఖిలా వరంగల్ ఈద్గాలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా క్రింద కిరాణం సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉర్సు దర్గా పీఠాధిపతి సయ్యద్ ఒబేద్ బాబా, నగర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నందిరాం నాయక్, మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం లు పాల్గొని ముస్లిం ప్రజలకు అడ్వాన్సుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ కార్యక్రమన్ని నిర్వహిస్తున్న తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎంఏ జబ్బర్ ని వారు అభినందిస్తూ ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇక ముందు కూడ చేయాలని ప్రోత్సహిస్తూ మీరు చేస్తున్న సహాయం పేద ప్రజలకు ఎంతో కొంత ఉపయోగ పడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చాంద్ పాషా,మరియు ట్రస్టు సభ్యులు ఎండి ఇంతియాజ్ ఖాన్, సయ్యద్ షబ్బీర్, సలీం, ఫహీం అహ్మద్, ఎండి సాదిక్, తదితరులు పాల్గొన్నారు.





## మున్నూరు కాపు ఉద్యోగుల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ : మున్నూరు కాపు ఉద్యోగుల మరియు విశ్రాంతి ఉద్యోగుల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు వీర బుచ్చయ్య పటేల్, కార్యదర్శి కామ సతీష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది.క్యాలెండర్‌ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి బండి సంజయ్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, సమాజ హితానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో మున్నూరు కాపు ఉద్యోగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏనుగుల సత్యనారాయణ పటేల్, రాష్ట్ర అధ్యక్షులు బాల శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర నాయకులు ఇనుముల రాజు పటేల్, నొగిళ్ళ కిషన్ పటేల్, పసుల రవికుమార్ పటేల్, జిల్లా నాయకులు శ్రీగిరి శ్రీనివాస్ పటేల్, వంగ సుధాకర్ పటేల్, గాజ నాగుల పటేల్, బొంతల రాజయ్య పటేల్, పేరుక నర్సయ్య పటేల్, బోనాల శ్రీహరి పటేల్, దాసరి రాజన్ బాబు పటేల్, మామిడి కిషన్ పటేల్, రాకేష్ పటేల్, గాజుల రవీందర్ పటేల్, అశోక్ పటేల్, నామ్ పవన్ పటేల్, సోమినేని నారాయణ పటేల్, రమేష్ పటేల్ పాల్గొన్నారు.

## రైతులను అన్నీ విధాలుగా సొసైటీ ఆదుకుంటుంది

### పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 29 : రైతులు ఆర్థికంగా బలపడితేనే రాష్ట్రం బలపడుతుందని వ్యవసాయం ప్రధాన వృత్తి అయిన భారతదేశంలో రైతులు ఆర్థికంగా వృద్ధి సాదిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ అన్నారు. ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. (పీఏసీఎస్) సర్వ సభ్య సమావేశాన్ని శనివారం సొసైటీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేడల జనార్ధన్ మాట్లాడుతూ సొసైటీలోని రైతులందరూ విదిగా ప్రభుత్వ ప్రతిఫలాలు దక్కించుకోవాలన్నారు. అందుకు సొసైటీ తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. సొసైటీ భవనంలో నిత్యం ఎరువులు కొరత లేకుండా అందిస్తున్నామన్నారు. గత ప్రభత్వంలో రైతు బందు మాత్రమే ఉండేదని ప్రస్తుత ప్రభుత్వంలో వ్యవసాయక ఉత్పత్తుల పై రైతులకు సబ్సీడీలు, రుణమాఫీతో పాటు పలు సంక్షేమ పతకాలు అందిస్తుందన్నారు. అర్హులైన రైతులందరూ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. రైతు కుటంబం నుంచి వచ్చిన తనకు రైతులకు సేవ చేయటం అదృష్టంగా బావిస్తున్నాని అన్నారు. నేడు ఉమ్మడి వరంగల్ వరం గల్ జిల్లాలోనే ఖిలా వరంగల్ సొసైటీ 70% ఋణల రికవరీ లో ఆదర్శంగా నిలిచిందన్నారు. అందుకు డి సి సి చైర్మన్ మార్నేని రవీందర్ రావు అలాగే సొసైటీ సభ్యులంతా సహకారం అందించారని అన్నారు. అంతకు ముందు రైతులు తమ తమ సమస్యలను తెలుపగా చైర్మన్ తో పాటు డైరెక్టర్లు వారికీ సలహాలు, హామీలు ఇచ్చారు. అప్పుల్లో అద్దె గదిలో ఉన్న సొసైటీకి సొంత భవనంతో పాటు ఆర్థికంగా బలీయంగా తీర్చిదిద్దిన ఘనత చైర్మన్ కేడల జనార్ధన్ దేనని డైరెక్టర్లు, రైతులు ఈ సందర్బంగా కొనియాడారు. ఈ సమావేశంలో ఏఓ రవీంద్రరెడ్డి, వైస్ చైర్మన్ సోలి భూలక్ష్మి, డైరెక్టర్లు బండి బాబురావు, బిల్లా హరేందర్, జూలూరి శ్రవణ్, తోటకూరి నర్సయ్య, గద్దె కొమురమ్మ, పసునూరి బి క్షపతి వేణురెడ్డి, ముప్ప సతీష్, పిన్నింటి రాజేశ్వర్రావు. ఆవునూరి కుమారస్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఈదురు విక్టర్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 29 : వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య కేక్ కట్ చేసి ఉగాది వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి అందించి శ్రీ విశ్వావసు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ.. యుగ అంటే యుగం, ఆది అంటే ప్రారంభం అంటే కొత్త యుగం ప్రారంభం అని అర్థం. చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. అంటే కాల గణాన్ని, గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్షాధికులను బ్రహ్మదేవుడు సృష్టించాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుండే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. అలాగే తెలుగు వారు నూతన సంవత్సరంలో జరుపుకునే మొదటి పండుగ. ఈ పండుగ ప్రత్యేకత ఉగాది పచ్చడి, ఇది షడ్రుచుల సమ్మేళనం, మరే ఇతర ప్రాంతాల్లో లేని ఉగాది పచ్చడి తెలుగు వారికే సొంతం. అందుకే ఉగాది పచ్చడి తిని కొత్త పనులు ప్రారంభిస్తారు. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. బెల్లం ఆనందానికి ప్రతీక, ఉప్పు రుచికి సంకేతం, వేప పువ్వు బాధలను తెలుపుతుంది, చింతపండు నేర్పుగా ఉండడం, మామిడి కొత్త సవాళ్లను ఎదుర్కోవడం, కారం సహనం కోల్పోయేటట్లు చేస్తుందని, ఈ పండుగ నాడు వీటన్నిటిని సమపాళ్లలో స్వీకరించి జీవితంలో వచ్చే కష్టసుఖాలను కూడా సమానంగా స్వీకరించాలన్న సందేశాన్ని అందించడమే ఈ ఉగాది పచ్చడి ప్రత్యేకత అని అయన తెలిపారు. ఈ పండుగను తెలుగు వారే కాకుండా మరాఠీలు గుడి పడ్వా, తమిళులు పుత్తాండు, మలయాళీలు విశు, సిక్కులు వైశాఖీ, బెంగాలీలు పోయ్, బైసాస్ అనే పేర్లతో జరుపుకుంటారని, మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల గురించి బాల్యం నుండే తెలియ చేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఉగాది వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజీఎం సమస్యలను వెంటనే పరిష్కరించండి

**తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతిపత్రం.**

**అడిషనల్ D.M.E పోస్ట్‌ని భర్తీ చేయాలి.**

**పూర్తిస్థాయి సూపరింటిండెంట్‌ను నియమించాలి.**

**ఆక్సీజన్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి.**

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 29: పేదలకు అత్యంత ముఖ్యమైన ఎంజీఎం ఆస్పత్రిని యుద్ధప్రాతిపదికన ప్రక్షాళన చేయాలని, వెంటనే తగిన నిధులు కేటాయించి సమస్యల్ని పరిష్కరించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంజీఎంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశరదా కి జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం కలెక్టర్ గారితో గంట రవికుమార్ మాట్లాడుతూ ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందన్నారు. ఆస్పత్రిలో సరిపడా బెడ్లు, వీల్‌చైర్లు, స్ట్రేచర్లు లేవని వాపోయారు. దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా, వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందనిన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు.

ఎంజీఎంకు ఇన్‌చార్జి సూపరింటిండెంట్‌తోనే కాలం వెల్లదీస్తున్నారని, దాంతో వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2డి, ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు. సిటీ%-%ఎంజోగ్రామ్, ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ, ఆర్‌సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు. ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని, పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు. ఎంజీఎంలో వైద్య సేవలు అధ్వానంగా మారినా, పేదలు పడరానిపాట్లు పడుతున్నా జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మాలుగా చూస్తూ ఉన్నారని రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని మండిపడ్డారు. అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని, పైకప్పు నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో కొందరు ఇంటినుంచి తెచ్చుకుంటున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్ , డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు గార్లు పాల్గొన్నారు.





# వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయి

## వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి గీతంబ

వరంగల్ (వాయిస్ టుడే ) మార్చి 29 : వ్యవస్థలు విచ్ఛిన్నమవుతూ చిన్న కుటుంబాలు పెరగుతున్నందునే సమాజంలో వృద్ధాశ్రమాలు పెరుగుతు న్నాయని వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ అన్నారు. వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సిబ్బందితో కలసి నగరంలోని రంగశాయిపేటలో గల సాయి, ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ శిబిరాన్ని ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి ఎం సాయికుమార్, డీఎంహెచి డాక్టర్ సాంబశిరావులులతో కలిసి ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థల్లో మార పులు రావటం వల్ల చిన్న కుటుంబాలు ఏర్పడుతున్నాయని అన్నారు. కొందరు తమ తలల్లిదండ్రులు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే స్తోమత లేకపోవటంతో వారిని వృద్ధాశ్రమాల్లో చేర్చుతున్నారన్నారు. ప్రాథమిక బంధువులకు, పెరిగిన సమాజానికి దూరంగా ఉండటం వలన వృద్ధుల్లో మానసిక, శారీరక సమస్యలు వస్తున్నాయన్నారు. వృద్ధులు అంటే వారసులు తమ బాధ్యతగా తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే చట్టపరంగా కఠినంగా శిక్షించాల్సి వస్తుందని హెచ్చరించారు. డీఎస్ఎల్ఏ సెక్రెటరీ ఎం. సాయికుమార్ మాట్లాడతూ ఎవరైనా తల్లి దండ్రులను, వృద్ధులను పట్టించుకోకపోతే తమకు పిర్యాదు చేసినట్లైతే ఉచితంగా న్యాయపరమైన సేవలను అందిస్తామన్నారు. వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని అన్నారు. వృద్ధులు సమాజాన్నే కుటుంబంలా బావించి సామాజిక బాధ్యతతో జీవించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచి) డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వైద్య పరీక్షలు నిర్వహించి పరీక్షలు చేయగా ఎక్కువ మంది వృద్ధులు రక్తహీనత, మానసిక రుగ్మతలతో పాటు, బీపీ, షుగరు. కంటి సమస్యలతో బాదపడుతున్నారన్నారు. ఆరోగ్య సమస్యలతో ఉన్న వారిని గుర్తించి వారికి మందులు, కళ్ళ అద్దాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఏయిడ్ కౌన్సిల్ మెంబర్ పి. శ్రీనివాసరావు, వైద్య అధికారులు డాక్టర్ రమ్య, సాయిప్రియ. మెడికవర్ డాక్టర్ పూర్ణచందర్రెడ్డి, వృద్ధాశ్రమ నిర్వాహకులు లావణ్య, లక్ష్మీనారాయణ, మామునూరు సీఐ రమేష్ ఎస్సైలు కృష్ణవేణి, శ్రీకాంత్ డిప్యూటి డిఎంఓ అనిల్ కుమార్, వృద్ధాశ్రమాల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

**జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు**

**భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు**

**ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా**

**మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**



ఖమ్మం బ్యూరో, మార్చి -29 ( వాయిస్ టుడే ): ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు.

ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు.

అమరావతి- భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు.

గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహరావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట జంక్షన్‌ను నిర్వీర్యం చేయడానికి కుట్రలు

**రైల్వే డ్రైవర్ల బదిలీలను వెంటనే నిలిపివేయాలి**

**అధికారుల కుట్రపై రైల్వే మంత్రికి ఫిర్యాదు చేస్తాం**

**కాజీపేట క్రూ కంట్రోల్ డిపో రక్షణకై ఉద్యమిస్తాం**

**బిజెపి మంత్రులు, నేతలు స్పందించాలి**

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



కాజీపేట, వాయిస్ టుడే: దక్షిణ మధ్య రైల్వే జోన్ కు ముఖ్యమైన సికింద్రాబాద్ డివిజన్ లో గల కాజీపేట జంక్షన్ ను నిర్వీర్యం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు. తాజాగా 185 మంది రైల్వే డ్రైవర్లు మరియు అసిస్టెంట్ డ్రైవర్ల అక్రమ బదిలీలు నిదర్శనంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే మండిపడ్డారు. శనివారం కాజీపేట జంక్షన్ పరిధిలోని రైల్వే సంఘ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ కొంతమంది రైల్వే అధికారుల కుట్రల ఫలితంగా కాజీపేట జంక్షన్ లో బదిలీలు జరిగాయని మండిపడ్డారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని క్రూ కంట్రోల్ డిపోను ఎత్తివేసేందుకు కొందరు రైల్వే అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపడం భాదాకరమని అన్నారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని క్రూ కంట్రోల్ డిపో నుండి కుట్రపూరితంగా జరిగిన రైల్వే డ్రైవర్ల అక్రమ బదిలీలను చేపట్టిన రైల్వే అధికారుల తీరుపై కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, కాజీపేట జంక్షన్ ను డివిజన్ గా మార్చేందుకు చర్యలు చేపడుతున్న తరుణంలో అధికారులు రైల్వే డ్రైవర్ల బదిలీలు చేపట్టడం ఏమిటని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నించారు.

కాజీపేట జంక్షన్ ను డివిజన్ కాకుండా ఎవరు అడ్డుపడిన ఊరుకునేది లేదనీ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. రైల్వే అధికారులు స్పందించి రైల్వే డ్రైవర్ల బదిలీలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి చెందిన మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు, నాయకులు రైల్వే డ్రైవర్ల బదిలీలపై స్పందించకపోవడం అనుమానాలకు దారితీస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైల్వే డ్రైవర్ల బదిలీలపై బిజెపి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని క్రూ కంట్రోల్ డిపో కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి రైల్వే శాఖ మంత్రిని కలుసుకొని క్రూ కంట్రోల్ పరిరక్షణకై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. దక్షిణమధ్య రైల్వే లోనే అతి కీలకమైన కాజీపేట జంక్షన్ పరంగా జరుగుతున్న పరిణామాలు అన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలీ, రైల్వే సంఘ్ నాయకులు మురళీకృష్ణ, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఉగాదివేళ నవసంకల్పానికి నాంధి పలకాలి

తొర్రూరు, మార్చి 29 వాయిస్ టుడే : ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాది లో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ఒకే విధంగా స్వీకరించాలని విషయాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ఉగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశుభాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వ్యక్తుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓలేటి లక్ష్మీణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప్ప మోహన్ శర్మ, వివి శర్మ, అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ,, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేషు, అన్నా వజ్జుల రాంబాబు పాల్గొన్నారు.



## శ్రీ నలంద పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు

తొర్రూరు, మార్చి 29 వాయిస్ టుడే : తొర్రూర్ పట్టణం నందులి బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాలలో ముందస్తుగా ఉగాది మరియు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అలాగే ఉగాదికి ఉగాది పచ్చడిని మరియు రంజాన్ కు సేమియా తయారు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ రంజాన్ మరియు ఉగాది పండుగలు ముందస్తుగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఉగాది యొక్క ప్రాముఖ్యతను అనగా యుగంఆది= యుగాది నుండి వచ్చిన పదమే ఉగాది అని, సోమకాసురుని నుండి వేదాలను విష్ణు రక్షించిన రోజు అని, ఆరు రుచుల కలయికతో అనారోగ్యాలను అంతం చేసేదే ఉగాది అని, ఈ ఆరు రుచుల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అలాగే రంజాన్ పండుగ విశిష్టతను గురించి పేద సోదర సోదరీమణులకు దానం చేస్తారని వివరించారు. ఒక్కో ఏడాదికి వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారని, ఈ ఏడాది అంటే క్రోధినామ సంవత్సరం నేటితో (మార్చి 29) ముగుస్తూ మార్చి 30 నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరముగా ప్రారంభం కానుందని అకాడమిక్ డీన్ డి యాకన్న తెలిపారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమ నిష్టలతో గడిపిన ముస్లింలు సోదరులు రంజాన్ పర్వదినాన అత్యుత్సాహంతో వేడుక చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతా రెడ్డి, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ముత్తారం రాములోరి కళ్యాణానికి తహశీల్దార్‌కి ఆహ్వానం

ముదిగొండ మండలం మార్చి 29 వాయిస్ టుడే : శ్రీ రామ నవమి సందర్భంగా ఏప్రిల్ 6 న జరుగు ముదిగొండ మండలం ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి జరుగు కల్యాణంకు ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ని మర్యాదపూర్వకంగా కలిసి రాములోరి కళ్యాణానికి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, ఆలయ చైర్మన్ తుళ్లూరు జీవన్ అనంతరం మాజీ జడ్పీటీసీ నాయకులు బుల్లెట్ బాబుకి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురంలో చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీఓ శ్రీధర్ స్వామి

ముదిగొండ మండలం మార్చి 29 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఎంపీడీవో శ్రీధర్ స్వామి శనివారం ఉదయం చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రోజువారి కూలీలు, ప్రయాణికులు,వేరే పనుల నిమిత్తం వచ్చే వారికి చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఎండాకాలం పూర్తయ్యే వరకు గ్రామపంచాయతీ సిబ్బంది చలివేంద్రాన్ని విజయవంతంగా కొనసాగించాలని కోరారు వారి వెంట గ్రామ పంచాయితీ కార్యదర్శి దేగల సురేష్, జిల్లా మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్,గ్రామ పంచాయితీ సిబ్బంది రవి,లింగయ్య, నాని,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.





## సీసీ రోడ్ల పనుల పరిశీలన

ముదిగొండ మండలం మార్చి 29 వాయిస్ టుడే : ముదిగొండ మండ్లా పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన సీసీ రోడ్ల పనులను పరిశీలించిన జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్, మాజీ వార్డ్ మెంబర్లు మారుతి వీరయ్య, సయ్యద్ రఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకై మంత్రి పొన్నంకు వినతి పత్రం సమర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



జమ్మికుంట మార్చ్ 29 (వాయిస్ టుడే) : ఉత్తర తెలంగాణలోని రెండవ స్థానమైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరుకై జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం శనివారం రోజున రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాల్సిందిగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నిధులు మంజూరు కై కృషి చేస్తానని రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు.



## విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలి

కరీంనగర్ రూరల్, మార్చి 29 (వాయిస్ టుడే): కరీంనగర్ మండలం జూబ్లీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు విద్యలు జీవన నైపుణ్యాల అవసరం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఉపయోగపడే నైపుణ్యాలను విద్యార్థులకు వివరించడం జరిగిందని ముఖ్యంగా తోటి విద్యార్థులతో సరదాగా ఉండాలని ఒకరికొకరు సహాయం చేసుకోవాలని ఈ ఆధునిక జీవితంలో పెరుగుతున్న వేగాన్ని మరియు మార్పును ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. తన జన్మదిన%శీ% సందర్భంగా విద్యార్థులకు అట్టలు మరియు ఇంగ్లీష్ కథల పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ జలజ, ఉపాధ్యాయులు సంస్థ సభ్యులు నయన్ పటేల్, హిమ సాయి, దేవి విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రతి పౌరుడు విధిగా ఓటు నమోదు చేయించుకోవాలి

కరీంనగర్, మార్చి 29 (వాయిస్ టుడే): స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ ఎన్ఎస్ఎస్ 3 యూనిట్ల వాలంటీర్ల ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో ఆరవ రోజున ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించి, తదనంతరం ఓటరు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఎన్ ఎస్ ఎస్ జాతీయ అవార్డు గ్రహీత పాల్గొని వాలంటీర్లను గ్రామ ప్రజలను యువత ను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు, కారోబార్, ప్రత్యేక అధికారి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ,వార్డ్ మెంబర్లు యువకులు పాల్గొని ఫామ్ 16 ద్వారా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు విధిగా ఆన్లైన్ ద్వారా, ఈసిఐ పోర్టల్ ద్వారా ఓటర్లు నమోదు చేసుకుని నూరు శాతం నమోదు చేసుకొని అంటే పూర్తిస్థాయిలో ఎన్రోల్మెంట్ చేసుకొని, పూర్తిస్థాయిలో అనగా నూరు శాతం పోలింగ్ శాతం జరిగే విధంగా ప్రజలు యువకులు విద్యావంతులు మేదావులు బాధ్యత తీసుకోవాలని గ్రామంలో చైతన్యాన్ని నింపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పొందాలని, ప్రభుత్వం నిధులను సరిగా వినియోగించుకోవాలని వారు సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి ఎలిజిబెత్ రాణి, డాక్టర్ కే అర్జున్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్ డాక్టర్ వి రాజేశం పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన విరామానంతరం ముఖ్య అతిథిగా మాజీ ప్రిన్సిపాల్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల కరీంనగర్ డాక్టర్ యాంసాని సత్యనారాయణ విచ్చేసి వాలంటీర్లను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు.




# ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి





### మిషన్ భగీరథతో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందించిన ఘనత కేసిఆర్‌ది

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ మార్చ్ 29 (వాయుస్ టుడే): ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.



## పలుకుబడితో పేద దళితుల భూమి కబ్జా

### న్యాయం కోసం దళితుల పోరాటం

కరీంనగర్,మార్చి 29 (వాయిస్ టుడే): సామాన్యుల భూమిని కబ్జా చేస్తే అడిగేవారే ఉండరూ అనుకున్నారో ఏమో గాని కరీంనగర్ పట్టణంలోని సర్వే నెంబర్ 100 లో ఉన్న దళితుల భూమిపై రెనె హాస్పిటల్ అధినేత డాక్టర్ బంగారి స్వామి కన్ను పడింది.ఇక అంతే అతని మామ పెద్దపెల్లి రాజనరసింహ కలిసి నకిలీ డిగ్రీతో బంగారి స్వామి భార్య రజిని ప్రియదర్శిని, అత్త శుశీల,బామ్మర్ది రవి లకు మామ రాజనరసింహ రిజిస్ట్రేషన్ చేసుకుని దొడ్డి దారిలో తమ భూమిని కబ్జా చేసేందుకుప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు వెళితే బంగారి స్వామి తనకు ఫ్రెండ్ అని అందులో హాస్పిటల్ కడితే తనకు షేర్ ఉంటుందని తమతోనే బహిరంగంగా చెప్పినట్టు బాధితులు ఆరోపించారు.ఈ సంధర్భంగా నారాయణ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని సిరిపురం కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 100 లో 1.21 ఎకరాల భూమికి దళితుడైన గడప పర్వతాలు అనే వ్యక్తి 1954 కాస్రా నుండి ప్రస్తుతం వరకు పట్టా కలిగి ఉండగా,1980 లో గడప పర్వతాలు మరణించారు.తన తదనంతరం ఏకైక వారసురాలైన లింగంపల్లి పోచమ్మ తన తండ్రి నుండి వచ్చిన1.21ఎకరాల భూమికి రెవెన్యూ శాఖలో పోచమ్మకి ప్రొసీడింగ్ కూడా ఉంది.పోచమ్మ గత సంవత్సరం మరణించడంతో ఆ భూమి పోచమ్మ కొడుకుకు చెందాల్సి ఉండగా,పోచమ్మమరణంతో కథ మలుపుతిరిగింది. కాలిగా ఉన్న ఎస్సిల భూమిపై కన్నేసిన రేనే ఆసుపత్రి యాజమాన్యం ప్రముఖ డాక్టర్ బంగారి స్వామి మామ పెద్దపెల్లి రాజనరసింహ ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని బెజ్జంకి కొండయ్య ద్వారా 23 గుంటల భూమిని కొనుగోలు చేసి,దాని నుండి నకిలీ డిగ్రీ పొంది. రాజనర్సింహ భార్య శుశీల, కొడుకు రవి,బంగారి స్వామి భార్య రజినిప్రియదర్శిని పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించాడు.ఈ భూమి డాక్టర్ బంగారు స్వామికి సంబంధించినదని గతంలో బోర్డు కూడా పెట్టుకున్నారు. ఇది గమనించిన పోచమ్మ కుమారుడు లింగంపల్లి నారాయణ తన భూమిని కబ్జా దారుల నుండి కాపాడాలని రెండు సంవత్సరాల నుండి పోరాడుతూనే ఉన్నాడు. బంగారి స్వామి ఆర్థిక బలంతో తన అనుచరులతో బెదిరిస్తూ దాడులకు యత్నించారనీ తెలిపారు. మరోసారి పెద్దపెల్లి రాజనరసింహ పేరుతో దొడ్డి దారిన బంగారి స్వామి బోర్డు పెట్టడంతో ఓపిక నశించి తన భూమి వద్దకు వెళ్లి మీడియాని సంప్రదించారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉంటామని, అధికారులు ఇప్పటికైనా అధికారులు తమ భూ రికార్డులను పరిశీలించి బంగారి స్వామి అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవించని వారికి దేశాన్ని పాలించే అర్హత లేదు

### మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



మానకొండూర్, మార్చి 29 (వాయిస్ టుడే): మహనీయులను, రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీలకు దేశాన్ని పాలించే అర్హత లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహనీయులను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట చేపట్టిన దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన నియోజవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలు క్షమించరన్నారు. మహనీయుల చరిత్రను మరుగునపర్చాలనే కుట్రలో భాగంగానే వారిపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పార్లమెంట్ వేదికగా అమిత్ షా మహాత్మాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు దేనికి సూచిక అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అమిత్ షా వ్యాఖ్యలను తప్పుపట్టకుండా ప్రధాని నరేంద్ర మోడీ సహా ఆ పార్టీ ఎంపీలంతా మౌనం దాల్చడంతో షా వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ సమర్థించినట్టుగా తేటతెల్లమైందని ఆయన పేర్కొన్నారు.మహనీయులను అవమానించే వారికి, రాజ్యాంగాన్ని కించపర్చే వారికి దేశాన్ని పాల్పించే అర్హత లేదన్నారు. మహనీయులపై సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరాజ్ హుస్సేన్, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, జెల్ల ప్రభాకర్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, దేవేంద్ర, సత్యారెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఎం రాజేశం, తాట్ల వీరేశం, సురేందర్, పాశం రాజేందర్ రెడ్డి, హన్మంతరెడ్డి, నారాయణరెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, అంజిత్ రావు, రామిడి తిరుపతి, సందీప్ కుమార్, బండిపల్లి రాజు, శ్రీనివాస్ రెడ్డి, బండారు రమేశ్, మాచర్ల ఆంజనేయులు, పోలు రమేశ్, రాము, తమ్మనవేణి రమేశ్ కుమార్ యాదవ్,కోంరడ్ సురేష్,రాకేశ్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కరీంనగర్, మార్చి 29(వాయిస్ టుడే): కరీంనగర్ లోని భారత్ టాకీస్ చౌరస్తాలో నియోజకవర్గం మాజీ ఇంచార్జి కళ్యాడపు ఆగయ్య ముందుగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేసి నారు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం కరీంనగర్ బైపాస్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్య క్రమం మాజీ ఇంచార్జి కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ వీరాభిమాని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఇంచార్జి కళ్యాడపు మాట్లాడుతు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డును వెంటనే ప్రకటించాలనీ డిమాండు చేశారు.తెలుగువారి ఆత్మ గౌరవం కాపడుటకొరకే ఎన్టీఆర్ రాజకీయ రంగంలోకి వచ్చారు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది. అప్పటికే నిరంతరంగా అధికారం చెలయిస్తున్న కాం గ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేసిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. వారి హయంలో జరిగిన అసెంబ్లీ. పార్లెంటు ఎన్నికల్లో కోలుకొని విధంగాఎంతో గడ్డు పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ ఏదురుకోవడం జరిగినది 1984.లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎన్టీఆర్ స్థాపించిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ లోకసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ స్వతాగ 30.మిత్ర పాక్షాలు 6,ఆరు స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా ఉండి సంచలనం సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీది ఆ ఘనత ఎన్టీఆర్ రామారావుదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం 6.స్థానాలు మాత్రమే ఆంధ్రప్రదేశ్ లో గెలవడంజరిగినది. కాంగ్రెస్ మహామహులు అందరు అట్టు ఎన్నికల్లో మట్టి కరుచుకుపోయరు.ఎన్టీఆర్ హయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు సార్లు కనివిని ఎరుగని సీట్ల తో అధికారం,ఒక సారి అధికారం కోల్పోయిన 75. సీట్లతో ఎన్టీఆర్ ప్రతి పక్ష నాయకుడు,కాంగ్రెస్ పార్టీకి 1994 అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడ దక్కలేదు ఎన్టీఆర్ రాజకీయ చరిత్ర, తెలుగుదేశం పార్టీ పై ఎన్టీఆర్ పై వున్న ప్రజాబి మానం ఎలాంటిదో అర్థం అవుతుంది.ఎన్టీఆర్ రాజకీయ చరిత్రను, తెలుగుదేశం పార్టీ చరిత్రను ఎవ్వర్ అదిగ మించలేరు, ఎన్టీఆర్ నీతి మంతమైన పాలన, ముఖ్యమంత్రిగా నెలకు ఒక్క రూపాయి, జీతం,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారం,ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు తెలంగాణలో దానితోనే నిజాం మైన స్వతంత్రం వచ్చింది పేద ప్రజలకు 2. రూ. కి బియ్యం, రైతులకు 50.రూపాయలకే కరెంట్, పేదలకు సగం ధరకే చీర దోతీ దేశంలో ఎవరు చేయలేని ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ఎన్నో అందించిన ఘనత ఎన్.టీ. రామారావుదే అని,అన్ని అర్హతలు ఉన్న ఎన్టీ.రామారావుకు భారత్ దేశ అత్యున్నత గౌరవ పురస్కారం భారతరత్న ప్రకటించక పోవడం సిగ్గు చెటుఅని.ఇది తెలుగువారికి అవమానకరం అని,కేవలం రాజకీయ కక్షతో మాత్రమే ఇవ్వడం లేదు, ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చిన రోజునే అవార్డుకు గౌరవం దక్కుతుందని కేంద్రం గుర్తుంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సందబోయిన రాజేశం గూడ లక్ష్మణ్,ఏలిమిల్ల కిషన్ సామాజిక నాయకుడు పోలాడి రామారావు ఎర్రవెల్లి రవీందర్,ఇట్ట మల్లేషం, తాటికొండ శేఖర్ ఎలుగురి మారుతి ఎర్రవెల్లి వినీత్,సాదినేని ప్రభాకర్, ఏడెల్లి లక్ష్మణ్, గూడూరి శ్రీధర్, బోడిగె మల్లేశం, దశరతం నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయండి

## సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, మార్చి 29 (వాయిస్ టుడే): ఏప్రిల్ 2 నుండి ప్రారంభం కానున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతమే లక్ష్యంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సన్నాహక సమావేశం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించగా, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కార్యక్రమ పిసిసి నియోజకవర్గ సమన్వయకర్త నమిండ్ల శ్రీనివాస్, పిసిసి జిల్లా సమన్వయకర్త రుద్ర సంతోష్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నేతలు హాజయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రను ఏ విధంగా విజయవంతం చేయాలనే దానిపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా నాడు మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడి 100 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ పాదయాత్ర చేపట్టడం జరుగుతుంది .బీజేపీ నేత కేంద్ర హోం మంత్రి పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఈ పాదయాత్ర చేపట్టడం జరుగుతుంది. బీజేపీ పాలనలో ప్రమాదంలో పడుతున్న రాజ్యాంగాన్ని, ప్రజా స్వామ్యాన్ని కాపాడటానికి ఈ పాదయాత్ర చేస్తున్నట్లు ఏఐసీసీ తెలిపింది.కష్ట పడ్డ కార్యకర్తలకు తప్పకుండా అవకాశాలు వస్తాయి. ఎవరు అడ్డుకున్నా, ఎవరు రాకున్నా పాదయాత్ర ఆగేదిలేదు.ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఒక డివిజన్ నుండి మరొక డివిజన్ కు ఇలా పాదయాత్ర కొనసాగుతుంది.

గతంలో ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై గడప గడపకు తిరిగి పాదయాత్ర చేపట్టిన స్ఫూర్తి మనలో ఉంది. కేటీఆర్ ఇటీవల కరీంనగర్ పర్యటనలో భాగంగా బలుపు మాటలు మాట్లాడుతున్నాడు, వాళ్ళు చేసిన అప్పులతో నేటికీ మనం అంతా ఆ అప్పు కట్టలేక అవస్తలు పడుతున్నారు, కరీంనగర్ లో మురికి నీళ్ళు వస్తున్నాయని ఇప్పుడు అంటున్నాడు, మీ మేయర్, మీ పాలక వర్గం ఉన్నప్పుడు ఈ నగరంలో మంచి నీటి సమస్య ఉందని మేము నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసినప్పుడు కేటీఆర్ ఎక్కడ పోయాడు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం వల్లనే నేడు పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పడంలో ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. పిసిసి జిల్లా మరియు నియోజకవర్గ సమన్వయకర్తలు రుద్ర సంతోష్, నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ

ఈ దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహాత్ములను తక్కువగా చేసి చూపిస్తుంది నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం, సోషల్ మీడియా వేదికగా గాంధీ కుటుంబంపై విషం చిమ్ముతూ వాస్తవాలతో అభూత కల్పనలతో ప్రజలలో ద్వేషం నింపుతున్నారు.ఏప్రిల్ 2 నుండి ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర ను ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది, ఇందుకు సంబంధించిన మెడల్ కిట్ లను పిసిసి నుండి దాదాపు 1000 సెట్లు జిల్లా లోని అన్ని మండలాలకు, పట్టణాలకు అందజేయబడుతాయి. ఇందులో అంబేద్కర్ ఫోటో, మహాత్మా గాంధీ ఫోటో, రాజ్యాంగ పుస్తకం, జాతీయ జెండా, మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ప్రతులు ఉంటాయి.మనం చేపట్టే ఈ పాదయాత్రపై ప్రజల్లో చర్చ జరిగే విధంగా పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా చూడాలి.అంబేద్కర్ అందరి వాడు, వారిని దళితులకే పరిమితం చేయవద్దు, ఈ పాదయాత్రలో అన్ని వర్గాలవారు, అన్ని కులాల వారు అంబేద్కర్ చిత్రపటాన్ని చేతబూని వారి భవిషత్ తరాలకు మానవులంతా ఒకటే అందరికీ సమాన హక్కులు ఉండాలి, అంటరాని తనాన్ని రూపుమాపాలన్న అంబేద్కకర్ ఆశయాలను ప్రజలకు చూపిస్తాము. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలి, గ్రామం, పట్టణంలోని ప్రధాన చౌరస్తాల వద్ద సమావేశం ఏర్పాటు చేయాలి, ఏప్రిల్ 1న పాదయాత్ర చేపట్టే ప్రాంతాలకు సంబంధించిన రూట్ మ్యాప్ ను తయారుచేసి ఆదిశగా పాదయాత్ర చేపట్టాలి, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన హామీలను ప్రచారం చేయాలి, డప్పులు, జెండాలు, ప్రచార రథంలో ఒక పండుగ వాతావరణంలో ఈ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించాలి, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు, ఇందుకు సంబంధించిన నివేదికను పిసిసికి అందజేయబడుతుంది.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహాత్ములను తక్కువగా చేసి చూపిస్తుంది నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం, సోషల్ మీడియా వేదికగా గాంధీ కుటుంబంపై విషం చిమ్ముతూ వాస్తవాలతో అభూత కల్పనలతో ప్రజలలో ద్వేషం నింపుతున్నారు.మనం చేపట్టే ఈ పాదయాత్రపై ప్రజల్లో చర్చ జరిగే విధంగా పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా చూడాలి.అంబేద్కర్ అందరి వాడు, వారిని దళితులకే పరిమితం చేయవద్దు, ఈ పాదయాత్రలో అన్ని వర్గాలవారు, అన్ని కులాల వారు అంబేద్కర్ చిత్రపటాన్ని చేతబూని వారి భవిషత్ తరాలకు మానవులంతా ఒకటే అందరికీ సమాన హక్కులు ఉండాలి, అంటరాని తనాన్ని రూపుమాపాలన్న అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు చూపిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలి, గ్రామం, పట్టణంలోని ప్రధాన చౌరస్తాల వద్ద సమావేశం ఏర్పాటు చేయాలి, ఏప్రిల్ 1న పాదయాత్ర చేపట్టే ప్రాంతాలకు సంబంధించిన రూట్ మ్యాప్ ను తయారుచేసి ఆదిశగా పాదయాత్ర చేపట్టాలి, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన హామీలను ప్రచారం చేయాలి, డప్పులు, జెండాలు, ప్రచార రథంలో ఒక పండుగ వాతావరణంలో ఈ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించాలి, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు, ఇందుకు సంబంధించిన నివేదికను పిసిసి కి అందజేయబడుతుంది.అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పొరుగు దేశాలతో పోల్చుకుంటే ఈ దేశం,ఈ దేశంలోని ప్రజలు సురక్షితంగా ఉన్నారంటే అది మన రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థ తోనే, అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి పౌరిణిపై, ప్రతి కార్యకర్తపై ఉంది. ఇప్పటికే నియోజకవర్గంలోని రెండు మండలాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.

బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంది.అంబేద్కర్ గారిపై, రాజ్యాంగంపై తమ దాడి కొనసాగిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఈరాష్ట్రంలో పరిపాలన ప్రారంభించిన నాటి నుండి చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృధి కార్యక్రమాలను ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరించాలి.స్వతంత్ర ఉద్యమంలో మనం పాల్గొనకపోయినా ఆ ఉద్యమాన్ని నడిపి స్వాతంత్ర్యాన్ని సాధించి మనకు స్వేచ్ఛను అందించిన మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో ఈ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టాలి.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే నేడు మనమంతా సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నాము, రాజ్యాంగాన్ని అంతమొందించాలని బీజేపీ బి ఆర్ నేతలు ప్రయత్నిస్తున్నారు, పార్టీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా రేపు రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఉన్నవారికి మంచి అవకాశంగా భావించవచ్చు.జిల్లా ప్రజలకు నగర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరికీ ఉగాది శుభాకాంక్షలు మరియు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కామిడీ రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, పిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి చర్ల పద్మ, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎలగందుల మల్లేశం, నియోజకవర్గానికి చెందిన మండల కోఆర్డినేటర్ మామిడి అనిల్ కుమార్ బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగాది పండుగకు సిద్ధమైన శ్రీ మహాశక్తి దేవాలయం



### ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు పూర్తి

### పంచాంగ శ్రవణానికి హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,మార్చి 29 (వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలకు సిద్ధమైంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను పురస్కరించుకొని శ్రీ మహాశక్తి దేవాలయానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు కనువిందు చేసేలా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో పాటు దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఆదివారం రోజున ఉగాది పండుగను పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 4:30 గం.లకు శ్రీ మహాదుర్గ,శ్రీ మహాలక్ష్మి,శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేపట్టనున్నారు. ఉదయం 7 గంటలకు ఉగాది పచ్చడి వితరణ, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవాలయంలో జరుగునున్న పంచాంగ శ్రవణ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా విచ్చేస్తున్న ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) విశ్వావసు నామ సంవత్సరంలో దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులంతా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.




# ఒవైసీసహా ఎవరు అడ్డుపడ్డా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

### దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం

### కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్..

### న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ

కరీంనగర్,మార్చి 29 (వాయిస్ టుడే): భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా.న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా. వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం.ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం.పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం.మతం కోణంలో ఆలోచించి దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు.ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహనా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహనా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు. దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది అన్నారు.




# శాతవాహన యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి

### ఇంజనీరింగ్ కళాశాలను హుస్నాబాద్ కు తరలించవద్దు.

### ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీలు.

కరీంనగర్, మార్చి 29(వాయిస్ టుడే): ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి, హుస్నాబాద్ కి తరలిస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శాతవాహన యూనివర్సిటీ ముందు ధర్నా నిర్వహించి అనంతరం అసిస్టెంట్ రిజిస్టర్ కిషోర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలు గజ్జెల శ్రీకాంత్ , మచ్చ రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా లో ఇంజనీరింగ్ కళాశాల కళ గానే మిగిలిపోతుందని వారు అన్నారు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ విద్యా కేంద్రంగా మారుతున్న తరుణంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరి డొనేషన్ ఫీజులు కట్టలేక విద్యకు దూరమైన పరిస్థితి ఉంది. ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ వస్తదని కోటి ఆశలతో విద్యార్థులు ఎదురు చూస్తుంటే వారి ఆశలు అడియాశలై చివరికి నిరాశ మిగిలిపోయిన పరిస్థితి కనబడుతుంది.దశాబ్ద కాలంగా విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా వచ్చిన ఇంజనీరింగ్ కళాశాలను రాజకీయ స్వలాభాల కోసం హుస్నాబాద్ కు తరలించడం విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రనే అని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైతున్న పరిస్థితి ఉంది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి లో జరిగిన యువ వికాసం సభ తన ప్రసంగంలో కరీంనగర్ జిల్లాలో కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పుతున్న పరిస్థితి ఉంది. ఇప్పటికైనా నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని శాతవాహన యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిది లేనియెడల పొన్నం ప్రభాకర్ ఇల్లు ముట్టడించి కరీంనగర్ కి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది.ఈ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి అరవింద్, రామారావు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్ , టౌన్ అధ్యక్ష కార్యదర్శులు రాము, హేమంత్, నాయకులు సురేష్ , సాగర్, సందీప్, సందేశ్ , రాకేష్, వరుణ్ పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే నాయిని

### నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని.. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 47వ డివిజన్ లో 13 లక్షల రూపాయలతో ఇంపీరియల్ కాలనీలో సిసి రోడ్డు మరియు 3లక్షల వ్యయంతో పోచమ్మగుడి పైప్ లైన్ కు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే కోరారు. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపాలలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ, 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ అజ్గర్, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, పసునూరి మనోహర్, మైసరపు సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, తమ్మడి మానస, పోగుల శ్రీనివాస్, సిలువేరు విజయభాస్కర్, దొంగల కుమారస్వామి, దువ్వ రాజులు, గరిగ శివ, బర్ల రాజ్ కుమార్, కొమురవెల్లి రమేష్, తిరుపతి శ్రీనివాస్, కొమురవెల్లి శ్రీనివాస్, దార్ల రాజ్ కుమార్, బిడారి రాజేందర్, బొబ్బిలి నాగరాజు, శోభన పోయిన బిక్షపతి, బబ్లు, భానుచందర్, మాతంగి వెంకటేశ్వర్లు, తమ్మడి మధు, తదితరులుపాల్గొన్నారు.




# కఠిన ఉపవాసం జీవన విధాన మార్పునకు దోహదపడుతుంది

### స్వరాష్ట్ర పోరులో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు

### మాజీ ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్

హనుమకొండ, వాయిస్ టుడే: పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అనుసరించే కఠోర ఉపవాసం వారి జీవన విధానంలో గొప్ప మార్పులకు దోహదపడుతుందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో శనివారం సాయంత్రం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, జీవిత పరమార్థాన్ని ఎరుకపరిచి, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ జన జీవనం దర్పణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర పోరులో ముస్లీం సోదరులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారని, ఉద్యమాన్ని గమ్యానికి చేరడంలో తోడ్పడ్డారని వినయ్ భాస్కర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పలు కార్యక్రమాల ద్వారా, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణకు మన దేశ విధానం గొప్పదని... కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని వినయ్ భాస్కర్ తెలిపారు.

వాయిస్ టుడే
జనహితం - మనహితం
హైదరాబాద్
ఆదివారం, 30 మార్చి 2025



## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

### కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు పెద్ద పీట వేస్తోంది

### ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, వాయిస్ టుడే: పవిత్ర రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపోందిస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రంజాన్ మసాన్ని పురస్కరించుకొని వేలేరు మండల కేంద్రంలోని లోని జామే మజీద్ లో ధర్మసాగర్, వేలేరు మండలాల ముస్లిం సోదరులకు ప్రభుత్వ పక్షాన అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గ మరియు రాష్ట్రం లోని ముస్లిం సోదరులకు కడియం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గం లో అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే ధర్మసాగర్, వేలేరు మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అర్హులైన నిరుపేద ముస్లింలకు ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి కష్టసుఖలలో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సద్దాం, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## బంజారా జా తిబాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం గర్వకారణం

### ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవి లాల్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 29: తెలంగాణ అసెంబ్లీ లో బిల్ ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగింది. ఈసందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్ నందు బంజారా జాతి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, అదేవిధంగా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈసందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ 1976 కు ముందు బంజారా జాతి డెనోటిఫైయిడ్ జాతిగా ఉందని ఆనాడు కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా జాతి స్థితిగతులపై అధ్యయనం చేయడానికి కమిటీ నీ ఏర్పాటుచేయడం జరిగిందని ఆ కమిటీ సిఫార్సు మేరకు ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న జలగం వెంగళ రావు నాయకత్వంలో 1976 లో బంజారా జాతిని ఎస్టీ జాబితాలో చేర్చడంతో ఇవాళ బంజారా జాతి విద్య, ఉపాధి, రాజకీయాలలో రిజర్వేషన్ పొందుతున్నారని తెలిపారు అదేవిధంగా ఈనాడు తెలంగాణాలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా భాషా గోర్ బోలి నీ రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని బిల్ ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరిగిందని కాంగ్రెస్ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు బంజారా జాతి పక్షనా ఉంటదని మరోసారి నిరూపించినందుకు బంజారా జాతి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ యొక్క బిల్ ఆమోదం కొరకు మాజీ ఎమ్మెల్సి రాములు నాయక్ కి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి, ఎమ్మెలె బాలు నాయక్ కి, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ కి తెలంగాణ బంజారా జాతి తరపున ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బంజారాల పక్షపాతి అని బంజారా జాతి ఎప్పటికి కాంగ్రెస్ పార్టీకి ఎన్నటికీ రుణపడి ఉంటదని పార్టీ సంక్షేమం కోసం బంజారా జాతి ఎప్పటికి అండగా ఉంటదని తెలిపారు. ఈకార్యక్రమంలో భట్టు మురళి, రాము నాయక్, ఉపేందర్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శంకర్, కిషన్, యోగి, నందిని, అనిల్, దేవా, బాలు నాయక్, సుమన్ నాయక్ మంజూర్ , రవి గౌడ్, సోమయ్య, పెంకి శ్రీను, సాంబయ్య, నాగేశ్వరావు, విజయ్, గంధం నరసింహ రావు, బాషా, రాములు నాయక్, కుశ నాయక్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామంలో రెండు చలివేంద్రాల ప్రారంభం



ఆసిఫాబాద్ జిల్లా, చింతలమనేపల్లి, వాయిస్ టుడే : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద, బారెగూడ దరంపల్లి రోడ్డులో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను చింతలమానేపల్లి ఎస్ఐ ఇస్లావత్ నరేష్, ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇస్లావత్ నరేష్ మాట్లాడుతూ, యువత సేవాగుణంతో ముందుండాలని, వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. వేసవి కాలంలో ప్రయాణించే ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన యూత్ సభ్యులను అభినందించారు. యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రయాణికుల, గ్రామస్థుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కావుడే సాయి కిరణ్, సలహాదారు గుర్లే విలాస్, అభ్యులు కొట్రంగి తిరుపతి, నాగరాజ్, మోహన్, వసంత్, మాజీ సర్పంచ్ రజిత నారాయణ, నాయకులు దుర్గం విజయ్, నికోడే శ్రీనివాస్, గ్రామస్థులు భిక్షపతి, బోజయ్య, శంకర్, తిరుపతి, గౌడ్ ధోని లింగయ్య, బరిగల శంకర్, అశోక్, శేఖర్, రామయ్య, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేసింది

**రాజ్యసభ, శాసన మండలి సభ్యత్వాలతోపాటు ఎన్నో ఉన్నత పదవులు ఇచ్చాం**

**పదేళ్లలో బీసీల కోసం రూ.55వేల కోట్లు ఖర్చు చేశాం**

**కులవృత్తులను బలోపేతం చేస్తే కొందరు ఎగతాళి చేశారు.**

**ఈ పదిహేను నెలల్లో కులవృత్తులు కుదేలయ్యాయి**

**బీసీ రౌండ్ టేబుల్ సమేవశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**




కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 29 : బీసీ నాయకత్వాన్ని తమ పార్టీ బీఆర్ఎస్ బలోపేతం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కవిత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ నాయకత్వం బలపడడానికి బీఆర్ఎస్ ఐదుగురిని రాజ్యసభకు పంపించడంతోపాటు 8 మందిని ఎమ్మెల్సీలను చేసిందని, 58 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఇచ్చి పెద్దపీట వేసిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి గతంలో ఎప్పుడూ బీసీలకు దక్కలేదని, మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ వీసీ చేశారని, అలాగే అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశామని, కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని, ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలన్నారు. బీసీల బిల్లులను కేంద్రం ఆమోదించేలా రాష్ట్ర బీజేపీ ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. గ్రామాలు, కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలను బయటపెట్టాలన్నారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ తమ పోరాటం వల్ల విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందన్నారు. రాష్ట్రంలో 50 శాతం పరిమితి మించింది కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామన్నారు.



## సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును సన్మానించిన మన్నెవార్/కొలవార్ సంఘం నాయకులు

ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్, వాయిస్ టుడే : సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు గారిని మన్నెవార్/కొలవార్ సంఘం నాయకులు ఈరోజు ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అసెంబ్లీలో తమ కులం సర్టిఫికెట్ సమస్యను ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా ఈ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, మన్నెవార్, కొలవార్ కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల రామస్వామి, కుర్మా రాజు, రాష్ట్ర కోశాధికారి సొల్లా బాపు, రాష్ట్ర యువజన అధ్యక్షులు డబ్బా గోపాల్, కొమురంభీం జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి రూపేష్, కౌటాల మండల సంఘం నాయకులు నాయిని సిద్ధయ్య, టెకం వెంకటేష్, యువజన అధ్యక్షులు పూజారి సుగుణకర్, బెజ్జూర్ మండల అధ్యక్షులు మండిగే హన్మంతు, బూడిద భీంరావ్, చింతపూడి పోషన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5వ శాఖలో వైభవంగా 5వ తరగతి విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు

ప్రాథమిక స్థాయి నుండి మధ్యతరగతి పాఠశాల స్థాయికి అర్హత సాధించిన 5వ తరగతి విద్యార్థులకు శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి -5 శాఖ ప్రిన్సిపల్ సాయి కృష్ణ మరియు హాస్టల్ ప్రిన్సిపల్ చందు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో ఒక అద్భుతమైన స్నాతక దినోత్సవం అని గ్రాడ్యుయేట్లను మరియు వారి కుటుంబాలను అభినందిస్తూ, విద్య యొక్క ప్రాధాన్యత గురించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని ఇచ్చారు. గ్రాడ్యుయేట్లు అయిన విద్యార్థులు పాఠశాలలో వారి అనుభవాలను, గురువుల ద్వారా వారు నేర్చుకున్న విషయాలను ప్రసంగాలతో, నృత్యాలతో మరియు పాటలతో తమ ప్రతిభను ప్రదర్శించి వారి నైపుణ్యాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొంపల్లి జోన్ ఏజీఎం జీవీ రమణరావు, ఆర్ఐ చక్రి, పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ హాస్టల్ ప్రిన్సిపల్ చందు, ప్రైమరీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, పాఠశాల డీన్ గోవింద్, ప్రాథమిక తరగతుల విభాగ ఇన్చార్జి వాసవి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని గ్రాడ్యుయేట్లు అయిన విద్యార్థులని సత్కరించి సర్టిఫికెట్లతో అభినందించారు.

## విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 29 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా రక్తదాతల సేవా సమితి

### అత్యవసర సమయంలో రక్తదానం చేసిన(ఓ నెగెటివ్) కానిస్టేబుల్ గోపాల్



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 29: కామారెడ్డి జిల్లాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగయ్య అనే పేసెంట్ కు అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గోపాల్ గారి సహకారంతో వారికీ కావాల్సిన ఓ నెగెటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హిందూ సంప్రదాయం ప్రకారం పెద్దమ్మ గుడి వద్ద జెండా ఎగురవేయాలి కొరివి నర్సింహులు



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 29 : కామారెడ్డి జిల్లాముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి నర్సింలు ఉగాది హిందూ సంప్రదాయం ప్రకారం పెద్దమ్మ గుడి వద్ద ముదిరాజ్ జెండా ఎగురవేయాలని బిబిపేట మండల చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు సాంప్రదాయ ప్రకారం అమ్మవారి దగ్గర జెండా ఎగురవేసి పచ్చడితో సాంప్రదాయ ప్రకారం అమ్మవారిని కొలుచుకొని జెండా పండగ ముద్రలకు ఉగాది అని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వరంలో బట్టు విట్టల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రతిసారి ఇలాగనే ఎగరవేయడం జరుగుతుంది. ఈసారి కూడా అమ్మవారి దగ్గర జెండా ఎగురవేసి పచ్చడితో సంస్కృతి ప్రకారం పెద్దమ్మ దగ్గర పంచాంగం నిర్మించాలని ఎవరికీ ఏ విధంగా ఉంది అని పెద్దమ్మ ఆలయం వద్ద అందరూ ఏకతాటిపై ఉండి విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## సింగరేణి చరిత్రలోనే రికార్డు స్థాయిలో అత్యధిక బొగ్గు రవాణాను చేసిన కొత్తగూడెం ఏరియా



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 29 : కొత్తగూడెం ఏరియా శుక్రవారం న ఒక్క రోజుకు గాను 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన ఏరియాగా రికార్డు నెలకొల్పింది. ఇందులో రైలు మార్గం ద్వారా 17 రేకులు (జే.వి.ఆర్.సి హెచ్.పి - 12 రేకులు ఆర్.సి హెచ్.పి - 05 రేకులు ) బొగ్గు రవాణా చేసి రైలు మార్గం ద్వారా 67,853 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 13,078 టన్నులు మొత్తంగా 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసింది. ఆది వారం న 69,719 టన్నుల బొగ్గు రవాణాను రైలు మార్గం ద్వారా 15 రేకులు (జే.వి.ఆర్.సి హెచ్.పి - 12 రేకులు ఆర్.సి హెచ్.పి %-% 03 రేకులు ) చేసి 60,059 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 9,660 టన్నులు మొత్తంగా 69,719 టన్నుల బొగ్గు రవాణా చేసి సృష్టించిన రికార్డును ఇప్పటి వరకు మొత్తం సింగరేణిలో ఏ ఏరియాకు సాధించని ఘనత కొత్తగూడెం ఏరియాకు దక్కింది. కొత్తగూడెం ఏరియా ఈ అరుదైన రికార్డును (80,931 టన్నుల బొగ్గు రవాణా ) సాదించడం ద్వారా తాను సృష్టించిన రికార్డును తానే అధిగమించి, రక్షణతో కూడిన ఈ సరికొత్త రికార్డును నెలకొల్పడం చాలా ఆనందదాయకంగా ఉందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రికార్డు ను నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని తెలియజేయడం జరిగింది.

## కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదర సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 29: కామారెడ్డి పట్టణ ప్రజలకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం 2025 సంవత్సరం శుభాకాంక్షలు ఈరోజు కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదర సంఘం ఆధ్వర్యంలో రేపు 30 2025 సంవత్సరము నూతన సంవత్సరం ఉగాది యొక్క కామారెడ్డి పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు రేపు కొత్త సంవత్సరము ఉగాది కొత్త సంవత్సరం గనుక రేపు ఎడ్ల ప్రదర్శన 4 గంటలకు జరుగుతున్నది మరియు కొత్త పంచాంగం కూడా 3 గంటలకు చెప్పడం జరుగుతుంది మన వీక్లీ మార్కెట్లోని జరుగుతుంది కావున పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నరని సదర్ సంఘం తరపున కోరుచున్నాము ఈ కార్యక్రమంలోని సదర్ సంఘం అధ్యక్షులు కాపు సంఘం అధ్యక్షులు ముదం శ్రీనివాస్ మరియు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాద చిన్న బాలరాజ్ యాదవ్ సంఘం అధ్యక్షులు అశోక్ యాదవ్ గౌడ సంఘం అధ్యక్షులు రాజాగౌడు మరియు రెడ్డి సంఘం అధ్యక్షులు అన్నారం మోహన్ రెడ్డి సార్ సంఘం ప్రతినిధులు పిట్ల వేణుగోపాల్ గెరిగంటి లక్ష్మినారాయణ, చింతల రమేష్. అనుమాండ్ల సురేష్, బొజ్జారవి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గిరిజన సంఘం నాయకులు బానోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ కోర్ బోలి లంబాడి భాషకు శాసనసభలో ప్రభుత్వ ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు మాట్లాడుతూ గిరిజనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. అటవీ ప్రాంతాలలో నివాసం ఉంటూ కాయకష్టం చేసుకొని బతుకుతున్న లంబాడ జాతి గిరిజనులకు కాంగ్రెస్ అంటేనే ప్రేమ అని అన్నారు. ఇందిరాగాంధీ హయాం నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వమే గిరిజనులకు మేలు చేస్తుందన్నారు ఇప్పటికీ పక్కా ఇండ్లను నిర్మించిన ఘనత పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నందికిషన్, బండారి బాల్ రెడ్డి, పందిర్ల శ్రీనివాస్, మిండేటి శ్రీనివాస్, గణపతి అనిల్ నాయక్, నవీన్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.